Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, అక్టోబరు 11, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నాలుగు వారాల్లోగా బదులివ్వండి



న్యూఢిల్లీ: కేంద్రపాలిత ప్రాంతం జమ్మూ కశ్మీర్ కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరించే విష యమై నాలుగు వారాల్లోగా సమాధాన మివ్వా లని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ అంశంపై దాఖలైన పలు పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వి నోద్ చంద్రన్‌ల ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. రాష్ట్ర హెూదాను పునరుద్ధరి స్తామంటూ ఇచ్చిన హామీని సాధ్యమైనంత త్వరగా కేంద్రం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలంటూ విద్యావేత్త జహూర్ అహ్మద్ భట్, సామాజిక-రాజకీయ ఉద్యమకా రుడు అహ్మద్ మాలిక్ తదితరులు తమ పిటిషన్లలో కోరారు. ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణ సమయంలో రాష్ట్ర హెూదాను తిరిగి ఇస్తామంటూ హామీ ఇచ్చిందని పిటిషనర్లు గుర్తు చేశారు. ఈ విషయంపై నాలుగు వారా ల్లోగా స్పందించాలని ఈ సందర్భంగా సీజేఐ బీఆర్ గవాయ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# గేమ్ చేంజర్ పాత్రలో రాష్ట్రం

- చింతా ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం
- పేద విద్యార్థులను దత్తత తీసుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య
- బయో ఇథనాల్ ప్లాంటుతో వాతావరణ సమతుల్యత.. రైతులకూ మేలు
- 'నంది సేవ్ ది బుల్' సరికొత్త ఆవిష్కరణ
- నెల్లూరు జిల్లాలో విశ్వసముద్ర ప్రాజెక్టులను ప్రారంభించిన సీఎం



నెల్లూరు, భారత్ 2047కల్లా ప్రబల ఆర్థికశక్తిగా ఆవిర్భవిస్తుందని.. ప్రపంచంలో నంబర్‌వన్ స్థానంలో ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. అప్పటికి ఆంధ్రప్రదేశ్ కూడా దేశంలో నంబర్‌వన్ స్థానంలో ఉంటుందని చెప్పారు. పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో రాష్ట్రం గేమ్ చేంజర్ పాత్ర పోషిస్తుందన్నారు. ప్రపంచంలో తెలుగుజాతి నంబర్‌వన్ స్థానంలో ఉంటుందని తెలిపారు. విశాఖలో రూ.88 వేల కోట్లతో ఏఐ సెంటర్ రాబోతోందని.. ఇది రాష్ట్ర భవిష్యత్‌కు గేమ్ చేంజర్ కానుందని వెల్లడించారు. శుక్రవారం నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో విశ్వసముద్ర బయో ఇథనాల్ ప్లాంట్‌ను, ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శశిధర్ పేరుతో నెలకొల్పిన చింతా



## 'ఆరోగ్యశ్రీ' అనారోగ్యశ్రీగా మారిపోయింది..

- కూటమి ప్రభుత్వం పెయిల్ అయింది!
- వైద్య ఆరోగ్య రంగంలో కూటమి ప్రభుత్వం పెయిల్
- చంద్రబాబు నాయకత్వంలో 'ఆరోగ్యశ్రీ' అనారోగ్యశ్రీగా మారిపోయింది
- నెట్ వర్క్ ఆస్పత్రులు బోర్డులు తిపేస్తున్నాయి

2లో



## ఇప్పటికైనా కాంగ్రెస్ తప్పు తెలుసుకోవాలి...

- వెంటనే ఎన్నికలు జరిపించాలి: ఈటల రాజేందర్
- బీసీ రిజర్వేషన్ల కోసం ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తామన్న ఈటల
- తమిళనాడులో రిజర్వేషన్లను అధ్యయనం చేసి రావాలని చెప్పానన్న ఈటల
- ప్రజలను గోల్‌మాల్ చేయకుండా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఈటల

2లో

## కోర్టు ఆదేశాలంటే లెక్కలేదా?

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తీరుపై హైకోర్టు ఆగ్రహం
- నాగారం భూముల్లో నిర్మాణాలు చేపడుతుంటే ఏం చేస్తున్నారంటూ నిలదీత
- వారంలోగా రిపోర్టు ఇవ్వాలని ఆదేశంటీ ఇదే చివరి అవకాశమని స్పష్టీకరణ



## మరియా కొరినా మచాడోకు 2025 నోబెల్ శాంతి బహుమతి... ట్రంప్ కు తీవ్ర నిరాశ

- 2025 సంవత్సరానికి నోబెల్ శాంతి బహుమతి ప్రకటన
- వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోకు అత్యున్నత పురస్కారం
- నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఆమె చేస్తున్న పోరాటానికి గుర్తింపు
- ప్రజాస్వామ్య హక్కుల కోసం అలుపెరగని కృషి చేస్తున్నారని కమిటీ ప్రశంస
- ప్రాణహాని ఉన్నా దేశం విడిచి వెళ్లని ఆమె ధైర్యాన్ని కొనియాడిన నోబెల్ కమిటీ
- ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెచ్చి, శాంతియుత మార్పు కోసం కృషి చేస్తున్నారని వెల్లడి

2లో

## భాగ్యనగరంలో ఎకరం భూమి రూ. 177 కోట్లు


- హైటెక్స్‌లో జరిగిన నరేడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి
- హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న భట్టివిక్రమార్క
- ఎలక్ట్రిక్ వాహనాలకు మినహాయింపు కల్పించినట్లు వెల్లడి



## అంజన్ అలక.. బుజ్జగింపు!

- జూబ్లీహిల్స్ టికెట్ దక్కకపోవడంతో ఆగ్రహం.. స్థానికుడే అభ్యర్థి అన్నది వంక మాత్రమే
- కామారెడ్డి, మల్కాజిగిరిలో స్థానికేతరుడు పోటీ చేయలేదా?
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎక్కడైనా పోటీ చేయొచ్చు: అంజన్‌కుమార్
- వెంటనే అంజన్ కార్యాలయానికి మీనాక్షి, మంత్రులు పొన్నం, వివేక్ బుజ్జగింపు.. మెత్తబడ్డ అంజన్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక.. ఆశావహులను అసంతృప్తికి గురిచేసింది. తమకు టికెట్ దక్కనందుకు వారు అలకబూనడంతో అధిష్ఠానం ప్రతినిధులు రంగంలోకి దిగి బుజ్జగించాల్సి వచ్చింది. ప్రధానంగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ అలకబూనడం పార్టీని ఆందోళనకు గురి చేసింది. తనకు టికెట్ దక్కకపోవడంపై శుక్రవారం ఉదయం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన అంజన్‌కుమార్.. కార్యకర్తలతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానంటూ బాంబు పేల్చారు. దీంతో అప్రత్తమైన పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
శనివారం, అక్టోబరు 11, 2025

# మరియా కొరినా మచాడోకు 2025 నోబెల్ శాంతి బహుమతి... ట్రంప్ కు తీవ్ర నిరాశ

ప్రపంచవ్యాప్తంగా శాంతి కోసం కృషి చేసే వారికి అందించే అత్యున్నత పురస్కారం, 2025 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతిని నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. వెనిజులాలో నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడో ఈ అత్యున్నత గౌరవానికి ఎంపికయ్యారు. దేశంలో పెరిగిపోతున్న నియంతృత్వ చీకట్లలో ప్రజాస్వామ్య జ్యోతిని వెలిగిస్తూ, లక్షలాది మందికి ఆశాకిరణంగా నిలుస్తున్న ఆమె ధైర్యానికి, శాంతియుత పోరాటానికి ఈ బహుమతి ఒక గుర్తింపు అని నోబెల్ కమిటీ అభివర్ణించింది. వెనిజులాలో నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్యం వైపు శాంతియుత పరివర్తన కోసం, ప్రజల హక్కుల కోసం మరియా కొరినా మచాడో చేస్తున్న నిరంతర కృషిని కమిటీ ప్రత్యేకంగా ప్రశంసించింది. ఒకప్పుడు లాటిన్ అమెరికాలో సంపన్నమైన, ప్రజాస్వామ్య దేశంగా ఉన్న వెనిజులా, నేడు క్రూరమైన, అధికార దాహంతో నిండిన ప్రభుత్వ పాలనలో తీవ్రమైన మానవతా, ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. దేశంలోని ఉన్నత వర్గాలు సంపదను పోగేసుకుంటుంటే, మెజారిటీ ప్రజలు తీవ్ర పేదరికంలో మగ్గుతున్నారు. దప్రభుత్వ హింసా యంత్రాంగం సొంత పౌరుల పైనే ప్రయోగిస్తుండటంతో, ఇప్పటివరకు దాదాపు 80 లక్షల మంది దేశం విడిచి పారిపోయారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో, విడిపోయిన ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో మచాడో కీలక పాత్ర పోషించారు. స్వేచ్ఛాయుత ఎన్నికలు, ప్రాతినిధ్య ప్రభుత్వం అనే ఉమ్మడి లక్ష్యం కోసం ఆమె అందరినీ ఏకం చేశారని కమిటీ కొనియాడింది. గత 20 ఏళ్లుగా మచాడో ప్రజాస్వామ్య ఉద్యమంలో చురుగ్గా ఉన్నారు. స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం ఆమె స్థాపించిన 'సుమేట్' అనే సంస్థ ద్వారా "తుపాకీ తూటాల కన్నా బ్యాలెట్ ఓట్లే ముఖ్యం" అనే నినాదంతో ఆమె ప్రజలను చైతన్యపరిచారు. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యం, మానవ హక్కులు, ప్రజా ప్రాతినిధ్యం కోసం ఆమె గొంతుకను బలంగా వినిపించారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో ఆమె అభ్యర్థిత్వాన్ని అధికార ప్రభుత్వం అడ్డుకున్నప్పటికీ ఆమె వెనక్కి తగ్గలేదు. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఎడ్మండో గొంజాలెజ్ ఉర్రుటియాకు మద్దతు ప్రకటించి, ఆయన గెలుపు కోసం పనిచేశారు. ఆ ఎన్నికల్లో ప్రభుత్వ రిగ్గింగ్‌ను అడ్డుకునేందుకు ఆమె నాయకత్వంలో లక్షలాది మంది వాలంటీర్లు పోలింగ్ కేంద్రాల వద్ద కాపలా కాశారు. వేధింపులు, అరెస్టులు, చిత్రహింసలు తప్పవని తెలిసినా వారు ధైర్యంగా నిలబడ్డారు. ప్రతిపక్షాలు స్పష్టమైన మెజారిటీతో గెలిచాయని ఆధారాలతో సహా నిరూపించినా, అధికార ప్రభుత్వం ఫలితాలను అంగీకరించకుండా అధికారాన్ని అంటిపెట్టుకుని కూర్చుంది. ప్రాణాలకు తీవ్రమైన ముప్పు ఉన్నప్పటికీ, దేశం విడిచి వెళ్లకుండా రహస్యంగా ఉంటూనే తన పోరాటాన్ని కొనసాగిస్తున్నారని నోబెల్ కమిటీ పేర్కొంది. అధికార శక్తులు విజృంభిస్తున్న తరుణంలో, మరియా కొరినా మచాడో వంటి స్వేచ్ఛా సంరక్షకులను గుర్తించడం చాలా కీలకమని కమిటీ అభిప్రాయపడింది.



# భాగ్యనగరంలో ఎకరం భూమి రూ. 177 కోట్లు

హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ప్రభుత్వ వేలంలో ఎకరం భూమి రూ. 177 కోట్లకు అమ్ముడుపోవడం నగర రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో తెలియజేస్తోందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. హైటెక్స్‌లో జరిగిన తెలంగాణ నరేడ్కో ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ మహానగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం పట్టణాభివృద్ధి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్‌లో రూ. 10,000 కోట్లు కేటాయిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, తాగునీటి అవసరాల కోసం దాదాపు రూ. 13,000 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరే ఇతర నగరంలో లేని విధంగా హైదరాబాద్‌లో 24 గంటలు నాణ్యమైన విద్యుత్, మంచినీటి సరఫరా జరుగుతోందని ఆయన అన్నారు. భవిష్యత్తులో నగరంలో ఎలక్ట్రికల్ బస్సులే నడుస్తాయని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపులు కల్పించినట్లు ఆయన వెల్లడించారు. రియల్టర్లు, బిల్డర్లను సంపద సృష్టికర్తలుగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందని ఆయన అన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# ఇప్పటికైనా కాంగ్రెస్ తప్పు తెలుసుకోవాలి...

తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు రిజర్వేషన్లు రావడం బీజేపీ ఆకాంక్ష అని, పార్టీ ఎల్లప్పుడూ బీసీల వెంటే ఉంటుందని ఆ పార్టీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఎక్కడకి రమ్మన్నా సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. తమిళనాడులో ఈ రిజర్వేషన్లు విజయవంతమయ్యాయని, అక్కడ అధ్యయనం చేయాలని గతంలో తాను చాలాసార్లు సూచించానని గుర్తు చేశారు. దేశంలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కలిగినవి షెడ్యూల్డ్ ట్రైబల్, షెడ్యూల్ క్యాస్ట్ అని, వారి జనాభా ఎంత ఉంటే అంత శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో 90 శాతం మంది ఉంటే 90 శాతం రిజర్వేషన్లు ఉన్నాయని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తప్పు తెలుసుకొని క్షమాపణ చెప్పి వెంటనే ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు గ్రామ స్వరాజ్యం జరగాలంటే గ్రామ సచివాలయాలు, మండల కార్యాలయాలు, జిల్లా పరిషత్తులు సమర్థంగా నడవాలని అన్నారు. 73, 74 రాజ్యాంగ సవరణలు రాజీవ్ గాంధీ తీసుకువచ్చారని గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చి ఎన్నికలు జరుపుతామని కాంగ్రెస్ చెప్పిందని, ఇప్పుడు ప్రజలకు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. మహారాష్ట్రలో ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా పదవులు పోయాయని గుర్తు చేశారు. బీహార్‌లో, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉన్నప్పటికీ రిజర్వేషన్లను కోర్టులు కొట్టివేస్తే ఏమీ చేయలేకపోయామని అన్నారు. దేశంలో ఇంత చరిత్ర కళ్ళ ముందు కనిపిస్తున్నా కాంగ్రెస్ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయటం మంచిది కాదని వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వం మోసం చేయకుండా, 42 శాతం రిజర్వేషన్‌తో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో పనిచేసిన వార్డు మెంబర్లు, సర్పంచులకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు ఇస్తున్నారని, వీరికి మాత్రం ఇవ్వడం లేదని విమర్శించారు. గత దసరాకు ఇస్తామని చెప్పిన బిల్లులు ఈ దసరాకు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. పనులు చేసిన వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలోపే పాత బిల్లులన్నింటినీ చెల్లించాలని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్ ఛార్జీలు రావడం లేదని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలుగా వేతనాలు రావడం లేదని అన్నారు. విద్యార్థులకు భోజనం పెట్టలేని పరిస్థితుల్లో సరఫరాదారులు కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు కనీసం అన్నం పెట్టాలనే ఆలోచన కూడా లేదా అని మండిపడ్డారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గెస్ట్ లెక్చరర్లు సైతం వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలన సరిగా లేదనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ గెలుపు రేవంత్ రెడ్డిదో, కాంగ్రెస్ పార్టీదో కాదని, అన్ని వర్గాలు కేసీఆర్‌ను కాదనుకుని ఓటు వేయడం వల్ల గెలిచారని అన్నారు. రోగ్యం, విద్యతో పాటు వివిధ శాఖల్లో ఉన్న చిన్న ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అదే రోజు చెకులు అందజేస్తామని చెప్పిన హామీ నెరవేరలేదని అన్నారు.

# కోర్టు ఆదేశాలంటే లెక్కలేదా?

హైదరాబాద్: న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలంటే లెక్కలేదా అంటూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మహేశ్వరం మండలం నాగారంలోని గైరాన్ సర్కారీ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని తాము ఆదేశించామని, ఆ ఉత్తర్వులను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని జూన్‌లో తాము ఆదేశించామని.. 4 నెలలు కావొస్తున్నా ఇప్పటివరకు ఎందుకు సమర్పించలేదని నిలదీసింది. ఆ భూముల వద్దకు వెళ్లి నిర్మాణాలు జరుగుతున్నాయా.. లేదా..పరిశీలించి నివేదిక సమర్పించడానికి ఏం ఇబ్బందని అడిగింది. కలెక్టర్ నుంచి ఇంత నిర్లక్ష్యాన్ని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఇది న్యాయస్థానం ఉత్తర్వుల ధిక్కరణే అవుతుందని స్పష్టం చేసింది. చివరి అవకాశం ఇస్తున్నామంటూ.. వారంలోగా నివేదిక అందజేయాలని, అందులో ఆలస్యానికి కారణాలను వెల్లడించాలని తెలియచెప్పింది. ఇదీ కేసు..: నాగారం గ్రామంలోని సర్వే నంబర్ 181, 182, 194, 195లోని గైరాన్ భూములను కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌లు, వారి బంధువులు అక్రమంగా కొనుగోలు చేశారని బిర్లా మల్లేశ్ గతంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఆ భూములను విక్రయించడం గానీ, బదిలీ చేయడం గానీ, నిర్మాణాలు చేపట్టడం సహా ఎలాంటి మార్పులు చేయవద్దని ప్రతివాదులకు తేల్చిచెప్పింది.



ఈ విధంగా న్యాయస్థానం ఉత్తర్వులున్నా వివాదాస్పద భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని మల్లేశ్ హైకోర్టులో ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. జూన్‌లో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు.. రెండు వారాల్లో పిటిషనర్ లేవనెత్తిన అంశాలకు సమాధానమిస్తూ నివేదిక అందజేయాలని కలెక్టర్‌ను ఆదేశించింది. అయినా కలెక్టర్ నివేదిక దాఖలు చేయకపోవడంతో మహేశ్ మరో ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ ఈవీ వేణుగోపాల్ కలెక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ న్యాయవాది విజ్ఞప్తి మేరకు వారం గడువిస్తూ తదుపరి విచారణ ఈ నెల 17కు వాయిదా వేశారు.



# 'ఆరోగ్యశ్రీ' అనారోగ్యశ్రీగా మారిపోయింది..

వైద్య ఆరోగ్య రంగంలో కూటమి ప్రభుత్వం పెయిల్ అయ్యిందని వైసీపీ మాజీ మంత్రి విడదల రజిని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో 'ఆరోగ్యశ్రీ' అనారోగ్యశ్రీగా మారిపోయిందని విమర్శించారు. 3 వేల కోట్లు బకాయిలు రాక నెట్ వర్క్ ఆస్పత్రులు బోర్డులు తిపేస్తున్నాయన్నారు. నెట్ వర్క్ ఆసుపత్రులు బకాయిలు విడుదల చేయాలని అనేక సార్లు ప్రభుత్వానికి లేఖలు రాశారని గుర్తు చేశారు. బకాయిలు నిలిచిపోవడంతో సేవలు నిలిపివేశారని, దేశంలో ఎక్కడ ఆరోగ్య సేవలు నిలిచిపోలేదని విడదల రజిని ఫైర్ అయ్యారు. '1059 నుండి 3257 వ్యాధుల వరకు ఆరోగ్యశ్రీ సేవలను గత ప్రభుత్వం పెంచింది. ఆరోగ్య ఆసరా కూడా నేడు లేకుండా చేసింది. 900 నెట్ వర్క్ ఆసుపత్రులను 2300కి పెంచింది గత ప్రభుత్వం. కరోనా సమయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు నాటి ప్రభుత్వం తీసుకుంది. ప్యామీలి డాక్టర్ పథకాన్ని తీసుకుని వచ్చాం. నెట్ వర్క్ డాక్టర్లు సమ్మె చేస్తున్నారు. పీహెచ్సీ డాక్టర్లు సమ్మె చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేదు. వైద్య ఆరోగ్యం పట్ల, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు. ఎమర్జెన్సీ వస్తే ప్రజలు వాళ్ల బాధలు వాళ్లు పడాల్సిందే. విద్య, వైద్యంలో ప్రజలు అస్తులు అమ్ముకోవాలి. ఇన్సూరెన్స్ మోడల్ అంటారు.. అది కూడా రెండున్నర లక్షలే. వాళ్ల స్టాండ్ ఏంటో వాళ్లకే క్లారిటీ లేదు' అని మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. 'ఇతర రాష్ట్రాల్లో ఇన్సురెన్స్ మోడల్, హైబ్రీడ్ మోడల్ విఫలం అయ్యింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకుని వచ్చిన ఆరోగ్యశ్రీని అన్ని రాష్ట్రాలు అమలు చేస్తుంటే.. ఆరోగ్యశ్రీని చంపాలని కూటమి ప్రభుత్వం చూస్తుంది. డయేరియా వంటి అంశాలు వచ్చిన ఎందుకు వచ్చిందో తెలుసుకునే పరిస్థితి లేదు. గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన మెడికల్ కాలేజ్లు అమ్మడంతో కూటమి ప్రభుత్వం బిజీగా ఉంది. నెట్ వర్క్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. మేము పీపీపీకి వెళ్లలేదు. పీపీపీ నుండి ప్రభుత్వం వెనక్కి వెళ్లే వరకు వైసీపీ పోరాటం చేస్తుంది. ప్రజలకు వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంది. ఆరోగ్య భద్రత, ఆర్ధిక భద్రత అందిస్తే రాష్ట్రం ముందుకు వెళ్తుంది.. ఆ పని కూటమి ప్రభుత్వం చేయడం లేదు' అని మాజీ మంత్రి విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గేమ్ చేంజర్ పాత్రలో రాష్ట్రం

శశిధర్ ఫౌండేషన్ నిర్మించిన 'నందగోకులం లైఫ్ స్కూల్', 'నంది పవర్ ట్రెడ్‌మిల్ మిషన్', 'నందగోకులం సేవ్ ది బుల్' ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, జేసీ పాల్గొన్న ఈ కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. మన ముందు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. మనతోపాటు పేద వర్గాలకూ గొప్ప భవిష్యత్ అందించే ఉద్దేశంతోనే పీ-4 కార్యక్రమం ప్రవేశపెట్టానని చెప్పారు. దాని స్ఫూర్తిని కొనసాగించే విషయంలో విశ్వసముద్ర సంస్థ, చింతా శశిధర్ ఫౌండేషన్ సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. ఇంకా ఏమన్నారంటే.. 'ఈ రోజు ఇక్కడ చింతా శశిధర్ ఫౌండేషన్ స్థాపించిన స్కూలును చూశాను. మూడో తరగతి విద్యార్థులు మిషన్ మెకనైజేషన్, ఏఐలో తర్ఫీదు పొందుతున్నారు. భవిష్యత్‌పై నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం చూసి నాకు ధైర్యం వచ్చింది. రాబోయే తెలుగు తరాల పిల్లలు ప్రపంచ సాంకేతిక రంగాన్ని శాసిస్తారు. ఇందులో ఎలాంటి అనుమానమూ లేదు. ఆర్థిక ఫలాలు పేదలు అందుకోవాలనేదే నా తపన. అందుకే పీ-4 ప్రవేశపెట్టాను. పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు... ఇంతకాలం సమాజం నుంచి తీసుకున్నారు. ఇప్పుడు సమాజానికి ఎంతోకొంత తిరిగిచ్చే సమయం వచ్చింది. మీరు సంపాదించినదానిలో కొంత పేదలకు ఇవ్వండి. పేద కుటుంబాలను దత్తత తీసుకుని వారి జీవన ప్రమాణాలు, ఆర్థిక స్థితిగతులు మారడానికి చేయూతనివ్వండి. శశిధర్ ఫౌండేషన్ చేసిన సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. నందిని లైఫ్ స్కూల్ ఒక అద్భుత పాఠశాల. పేద విద్యార్థులను దత్తత తీసుకుని వారికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందిస్తున్నారు. ఇలాంటి స్ఫూర్తి కావాలి. ఫౌండేషన్ సేవలు మరింత మందికి ఆదర్శం కావాలి. అప్పుడే పేదరికం లేని సమాజం సాకారం అవుతుంది. విశ్వసముద్ర సంస్థ, శశిధర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం. బయో ఇథనాల్ ప్లాంట్ ద్వారా వాతావరణ సమతుల్యతతోపాటు రైతులకు మేలు జరుగుతుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా బయో ఇథనాల్‌ను వినియోగించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను అందిపుచ్చుకుని ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం. ఇక 'నందిని సేవ్ ది బుల్' ప్రాజెక్టు ఇప్పటి వరకు ఎప్పుడూ, ఎక్కడా చేయని సరికొత్త ఆవిష్కరణ. వారసత్వ సంపదగా మానవ నాగరికతతో బలమైన అనుబంధం కలిగిన ఎడ్ల జాతి అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నప్పుడు వాటి ద్వారా సరికొత్త ఆదాయ మార్గాలను ఈ ప్రాజెక్టు చూపింది. ఎద్దులను ట్రెడ్‌మిల్‌పై నడిపించడం ద్వారా విద్యుదుత్పత్తి చేసే విధానం అద్భుతం. బహుశా ఇలాంటి ప్రయోగం ఇప్పటి వరకు ఎక్కడా జరిగి ఉండదు. ఒకవైపు పర్యావరణ పరిరక్షణ.. మరోవైపు పశుజాతి సంరక్షణ.. ఇంకోవైపు పేద విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందిస్తున్న చింతా శశిధర్ ఫౌండేషన్‌ను ప్రభుత్వం తరపున అభినందిస్తున్నా.

# అంజన్ అలక.. బుజ్జగింపు!

(మొదటి పేజీ తరువాయి)

వెంకటస్వామి ఆయన కార్యాలయానికి వెళ్లి బుజ్జగించారు. వాస్తవానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థిత్వంపై సర్వేలు నిర్వహిస్తున్నప్పుడే.. టికెట్ తనకే ఇవ్వాలని, గెలిచాక మంత్రి పదవీ ఇవ్వాలని అంజన్‌కుమార్ డిమాండ్ చేసిన విష యం తెలిసిందే. అనంతరం నియోజకవర్గ ఓటర్లకు హామీలిస్తూ అంజన్‌కుమార్ పేరిట పోస్టర్లు వెలిశాయి. టికెట్ రేసులో ఆయన చివరిదాకా పోటీ పడ్డారు. అయితే పలు అంశాల ఆధారంగా అధిష్ఠానం.. నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా బుధవారం ప్రకటించింది. దీనిపై గురువారం మౌనంగానే ఉన్న అంజన్‌కుమార్.. శుక్రవారం తన అసంతృప్తిని బయటపెట్టారు. తన కార్యాలయంలో అంజన్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఫలానా అభ్యర్థిని నిర్ణయిస్తున్నట్లుగా తనకు మాట వరసకైనా చెప్పలేదన్నారు. గతంలో ఒకాయన కామారెడ్డి, మల్కాజిగిరిలో పోటీ చేసినప్పుడు రాని లోకల్, నాన్‌లోకల్ సమస్య.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనే ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో తాను ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చునని చెప్పారు. స్థానిక అభ్యర్థి అన్నది ఒక వంక మాత్రమేనన్నారు. తనకు టికెట్ రాకుండా చేసిందెవరో తర్వాత చెబుతానన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం పని చేశానని, కనీసం జూబ్లీహిల్స్ కమిటీలోకి కూడా తనను తీసుకోలేదని తప్పుబట్టారు. ఒరిజినల్ కాంగ్రెస్ నేతలకు రెండొందల శాతం అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. దీంతో విషయం తెలుసుకున్న మీనాక్షీ నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి.. అంజన్ కార్యాలయానికి వెళ్లి ఇది అధిష్ఠానం నిర్ణయమని చెప్పారు. భవిష్యత్తులో ప్రాధాన్యం ఇస్తామని నచ్చజెప్పారు. మీనాక్షి బుజ్జగింపుతో మెత్తబడ్డ అంజన్.. మధ్యాహ్నానికి అలక వీడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ చర్యలతో తాను మనస్తాపానికి గురయ్యాన ని, కానీ.. రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తనకు ముఖ్యమని అన్నారు. అయితే పార్టీ కష్టకాలం లో వెంట ఉన్న తనను ఇప్పుడు పక్కన పెడతారా అని ఆవేదన వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అంజన్‌కుమార్‌యాదవ్.. అప్పుడు గెలిచి ఉంటే మంత్రి అయ్యేవారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెసకు అంజన్‌కుమార్ పెద్ద దిక్కుగా ఉంటూ వస్తున్నారని తెలిపారు. కంటోన్మెంట్‌లో గెలిచినట్లుగానే.. జూబ్లీహిల్స్‌లోనూ కాంగ్రెస్ గెలవబోతోందని, అంజన్‌కుమార్ ముందుండి పార్టీని నడిపిస్తారన్నారు. టికెట్ ఆశించి భంగపడ్డ మరో ఇద్దరు నేతలు రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ గుర్రం మురళీగౌడ్ గురువారం నుంచి పార్టీ అగ్రనేతలకు ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు. దీంతో శుక్రవారం సాయంత్రం మంత్రులు వివేక్, పొన్నం, ఏఐసీసీ ఎన్నికల ఇన్‌చార్జి విశ్వనాథన్ తదితరులు సీఎన్‌రెడ్డి, మురళీగౌడ్ ఇళ్లకు వెళ్లారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవించాలని, మున్ముందు సముచిత గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇక మరో ఆశావహురాలు కంజర్ల విజయలక్ష్మితోనూ మాట్లాడేందుకు ప్రయత్నించగా.. ఆమె అందుబాటులోకి రాలేదని సమాచారం. ఇదిలా ఉండగా.. అంజన్ అలకబూనడం, మీనాక్షి వెళ్లి బుజ్జగించడం గాంధీభవన్ వర్గాల్లో చర్చనీయాంశమైంది.





# GMA వ్యవస్థాపక సభ్యులకు ఘన సన్మానం

## గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభలు ఘనవిజయం

### వర్జీనియాలో అద్భుతంగా సాగిన కార్యక్రమం

### నిజాం క్లబ్‌లో ఘన సన్మానం

హైదరాబాద్, (వాయిస్ టుడే ప్రతినిధి): అమెరికా వర్జీనియాలోని లీస్‌బర్గ్ నగరంలో గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ (GMA) ఆధ్వర్యంలో నిర్వహించిన మొట్టమొదటి మహాసభలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆగస్టు 30, 31 తేదీల్లో రెండు రోజులపాటు ఉత్సాహంగా సాగిన ఈ మహాసభల్లో అమెరికా వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు కుటుంబాలు పాల్గొని మహాసభలను ఘనవిజయవంతం చేశారు. ఈ మహాసభలను GMA వ్యవస్థాపక చైర్మన్ ప్రవీణ్ అండపల్లి, కన్వీనర్ రజనీకాంత్ సంగని సమన్వయంతో అద్భుతంగా నిర్వహించారు. మున్నూరు కాపుల సామాజిక, విద్యా, సాంస్కృతిక అభివృద్ధి దిశగా చర్చలు, ఆత్మీయ సమావేశాలు జరిగాయి.

### నిజాం క్లబ్‌లో ఘన సన్మానం

మహాసభల అనంతరం భారతదేశానికి తిరిగి వచ్చిన ప్రవీణ్ అండపల్లి, రజనీకాంత్ సంగనిలకు హైదరాబాద్ నిజాం క్లబ్‌లో ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ మెజిషియన్ సామల వేణు, వాయిస్ టుడే ఎండీ కొత్త లక్ష్మణ్ పటేల్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, రుద్ర సంతోష్,



వామన్ రావు ,మధుసూదన్ ముగ,సదుల వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

### అతిథిగా ఇండియన్-అమెరికన్ రాజు చింతల

ప్రముఖ ఇండియన్-అమెరికన్ ఎంట్రప్రెన్యూర్, అమెరికా రిపబ్లికన్ పార్టీ నేత రాజు చింతల కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సన్మానం అందుకున్నారు.

రాజు చింతల మాట్లాడుతూ.. “భారతదేశంలోని మున్నూరు కాపు సోదరుల ప్రేమ, అనురాగాలకు హృదయపూర్వక ధన్యవాదాలు. అమెరికాలో ఉన్న మన తెలుగు వారికీ, మున్నూరు కాపు కుటుంబ సభ్యులకీ ఎల్లప్పుడూ అండగా ఉంటాను. సమాజ అభివృద్ధి కోసం తగిన సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాను.” అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సామల వేణు, మరియు రుద్ర సంతోష్ మాట్లాడుతూ.. “ఈ కార్యక్రమంలో పాల్గొనడం మాకు చాలా సంతోషంగా ఉంది. అక్కడ వారు చూపిన ఆతిథ్య సత్కారం, అద్భుతమైన ఏర్పాట్లు మా మనసును తాకాయి. ఎంతో వ్యయ ప్రయాసలు పడి ఈ మహాసభలను విజయవంతం చేసిన GMA సభ్యుల కృషి అభినందనీయమైనది” అని వారు ప్రశంసించారు.

అలాగే బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ.. “మున్నూరు కాపుల కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు. భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు నా వంతు సహకారం తప్పక అందిస్తాను,” అని ఆయన తెలిపారు.

### సమాజ ఐక్యతకు కొత్త దిశ

ప్రవీణ్ అండపల్లి, రజనీకాంత్ సంగని మాట్లాడుతూ.. “అమెరికాలో నిర్వహించిన మహాసభలు మున్నూరు కాపుల గ్లోబల్ ఐక్యతకు పునాది వేశాయి. విదేశాల్లో ఉన్న మన సోదరులు మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు. సమాజ అభివృద్ధి కోసం దేశా మరియు విదేశాల్లోని కులబంధువులతో కలిసి ముందుకు సాగుతాం” అని వారు తెలిపారు.



## బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న శక్తుల దిష్టిబొమ్మలు ప్రిన్స్ కార్నర్ చౌరస్తాలో దగ్ధం

### నిరసన తెలిపిన బీసీ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్ను అడ్డుకున్న, రిజర్వేషన్ వ్యతిరేక శక్తుల, దిష్టిబొమ్మను దహనం చేసే “నిరసన” కార్యక్రమాన్ని చేపట్టడంతో,అక్కడికి వచ్చిన పోలీసులు నిరసన కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. కొద్దిసేపు తోపులాట మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.బీసీ నాయకులకు పోలీసులకు మధ్యన కొంత వాగ్వివాదం కూడా ఏర్పడింది. అనంతరం, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో శాసనసభలో చట్టం చేసి, స్థానిక సంస్థల ఎన్నికలు 42% తో, ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించ వలసి ఉండగా, కొందరు రిజర్వేషన్ వ్యతిరేక శక్తులు,బీసీల 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకునే, దురుద్దేశంతో హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు వెళ్లడం, బీసీల 42 శాతం రిజర్వేషన్లను ఆపివేసి. స్థానిక ఎన్నికలను నిలిపి వేయడం తో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సాబన్ కార్ వెంకటేష్ , గాజుల క్రాంతి కుమార్, తురకపల్లి మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్, వడిచర్ల కృష్ణ యాదవ్, నాయకుడు పిట్టల బాలరాజ్ ముదిరాజ్,సిరికొండ శివకుమార్ రజక, రత్న రాజు వంజరి, రామకృష్ణ యాదవ్,తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలోనే నిజమైన సంతృప్తి

### ఆర్య వైశ్య సంఘం ఇసామియా బజార్ అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ గుప్త



కాచిగూడ, అక్టోబర్ 10: సామాజిక సేవలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని ఆర్యవైశ్య సంఘం ఇసామియాబజార్ అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ గుప్త అన్నారు. శుక్రవారం కాచిగూడ లోని కార్యాలయంలో చేయూత కార్యక్రమంలో భాగంగా నిరుపేద మహిళలకు నగదు, నిత్యావసర వస్తువులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత సంపాదించినా రాని ఆనందం పేదరికంలో మగ్గుతున్నవారికి చేయూత అందించడంలో ఉంటుందన్నారు. కాచిగూడ వైశ్య హాస్టల్ ట్రస్ట్ కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఐకమత్యంతో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు బేషుగ్గా ఉన్నాయని అభినందించారు. కార్యక్రమంలో కొమరిశెట్టి అనిల్ కుమార్, గాదె మహేష్, విప్పుల అనిల్, ఎర్రం లక్ష్మణ్, కోక్కొండ నిఖిలేశ్వర్, బేజగం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి గ్రంథాలయంలో పట్టణ సీఐ రమేష్ పుట్టినరోజు

### :- యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైజ్ చిస్తీ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి పట్టణ సీఐ రమేష్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థలో పుట్టినరోజు వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైజ్ చిస్తీ ఆధ్వర్యంలో ఘనం జరిపారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ కు శాలువాతో ఆయన సత్కరించి స్వీట్ అందజేశారు. అనంతరం గ్రంథాలయ శాంతి భద్రతల సమస్య పరిష్కారంపై సిఐతో చర్చించారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలో గల భువనగిరి పట్టణంలో గల జిల్లా గ్రంథాలయ ఆవరణలో జిల్లా గ్రంథాలయ సంస్థకు సంబంధించిన శాంతి భద్రతల సమస్యను, గ్రంథాలయ సంస్థ పరిసర ప్రాంతాల్లో ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు, జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన సిఐ కి వివరించారు. ఆయన సమ్మతించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.


ఎండి అవేస్ చిస్తి మాట్లాడుతూ పట్టణ సీఐ రమేష్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయమని,



పోలీస్ స్టేషన్ ఆవరణ పరిసర ప్రాంతాలను పునరుద్ధరించడం, నూతనంగా ఆధునికరించడం,పట్టణ ప్రజల ఫిర్యాదులు సమస్యలపై వెంటనే స్పందించడం అభినందనీయమన్నారు.వారి పుట్టినరోజు సందర్భంగా భువనగిరి పట్టణ ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వారు మునుముందు ఉన్నత శిఖరాలు అధిరోహించి, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండి మజహర్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు,సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు, గుర్రాల శ్రీనివాస్, ఎండి లయక్ అహ్మద్, ఎండి సలావుద్దీన్, తాడూరి నరసింహ, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నాగారం శంకర్, పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు, హీరేకార్ రమేష్, కేకేఆర్ యువసేన అధ్యక్షులు వస్తుపుల సాయి, వడిచర్ల శరత్ యాదవ్, జాలిగం శివ పాల్గొన్నారు.

## వైద్యా వాలంటీర్లకు అల్పహారం, భోజనం అందచేయండి

### హెూప్ ఫౌండేషన్ చైర్మన్‌ను కోరిన శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది



శేరిలింగంపల్లి, అక్టోబర్ 10(వాయిస్ టుడే): పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా అదివారం శేరిలింగంపల్లి మండల పరిదిలోని 136 పల్స్ పోలియో బూత్లలో పనిచేసే సిబ్బందికి అల్పాహారం, మాధ్యాహ్నం భోజనం, త్రాగునీరు అందచేయాలని శేరిలింగంపల్లి వైద్య సిబ్బంది హెూఫ్ పౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ను కోరారు. వైద్యాధికారి ఉమాదీపక తరపున హెూప్ ఫౌండేషన్ కు విన్నవిస్తున్న వినతి పత్రాన్ని వైద్య సిబ్బంది పొండు హెూఫ్ ఫౌండేషన్ కార్యాలయంలో కొండ విజయ్ కుమార్ కు అందచేశారు. శేరిలింగంపల్లి మండల పరిదిలోని మొత్తం 136 పల్స్ కేంద్రాలతో పాటు బస్టాప్లతో పాటు రైల్వే స్టేషన్ లలో సైతం పల్స్ పోలీయే అందించే సిబ్బంది సూమారు 700 పైగా ఉంటారని, సిబ్బందికి ఉదయం టిఫిన్లతో పాటు భోజనాలు అందచేయాలని కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంలో అశావార్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు పాల్గొనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ మేరకు హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్ సానుకూలంగా స్పందించి వైద్య అధికారులు కోరినట్లుగా సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి వైద్య సిబ్బంది, హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## బీసీల ద్రోహి బిజెపి....

### సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్

సికింద్రాబాద్, అక్టోబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీల న్యాయబద్ధమైన 42 శాతం రిజర్వేషన్లను బిజెపి అడ్డుకుంటూ బీసీలకు ద్రోహం చేస్తుందని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం అడ్డగుట్ట లోని పార్టీ ఆఫీసులో ఏర్పాటుచేసిన సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భాజపా కట్టుబడి ఉందని ఒక వైపు మాట్లాడుతూనే మరోవైపు కోర్టులో కేసులు వేస్తూ, కేంద్రంలో బిజెపి రిజర్వేషన్ల బిల్లును ఆమోదించకుండా అడ్డుకుంటూ డ్రామాలాడుతుందని మండిపడ్డారు. బిజెపికి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు తక్షణం ఆమోదం తెలిపి రిజర్వేషన్ల పెంపును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఒకవైపు స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహించ పోవడం వల్ల ఇప్పటికే గ్రామాలలో పాలన కుంటుపడిందని దీంతో ప్రజలు తీవ్రమైన అవస్థలకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా బీసీ బిల్లును అడ్డుకుంటున్న బిజెపికి వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోరే ప్రజాస్వామిక లౌకిక శక్తులు పోరాటాలకు సిద్ధమవుతూ బిజెపి కుట్రలను ఎండగట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ సికింద్రాబాద్ నాయకులు కొముురెల్లి బాబు, గౌరీ నాగరాజ్, పాకాల యాదగిరి, సత్యనారాయణ, కొండల్, శ్రీనివాస్, సుదర్శన్, నాగ భూషణం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతులు ఆపడం రాజ్యాంగ విరుద్ధం

### ఓయూ ప్రతిష్టను దిగజార్చారు....

సికింద్రాబాద్, అక్టోబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ అర్హత కల్గిన 48 మంది ప్రొఫెసర్లకు పదోన్నతి ఆపడం రాజ్యాంగ విరుద్ధమనీ, అర్హత లేని వారికి పదోన్నతి కల్పించి ఉస్మానియా విశ్వవిద్యాలం ప్రతిష్టను దిగజారిచ్చారని ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ డీన్ ఫాకల్టీ అఫ్ లా %ా×% (భీమ్ రావ్ అంబేద్కర్) పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ విమర్శించారు. శుక్రవారం కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ ఉస్మానియా విద్యాలయం కమిటీ రూంలో ఉస్మానియా టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమామావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లకు న్యాయం జరిగే వరకు వారు చేసే అన్ని పోరాటల్లో పాల్గొనడమే కాకుండా వారికీ అండగా న్యాయ పోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఉస్మానియా టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ మనోహర్ మాట్లాడుతూ 48 ప్రొఫెసర్ల న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదని వివిధ ప్రజాసంఘాలు మేధావులు రాజకీయ పార్టీలతో చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు నటానియల్ వెంకదాస్, సురేష్ కుమార్, రోజా రాణి, సుజాత నాయక్, ఛాయా, అపర్ణ, శ్రీనివాస్ నాయక్, వెంకటేశ్వరావు, రమేష్ బాబు, రామకృష్ణ గౌడ్, సుష్మ, పద్మాలత, నర్సింహా, కృష్ణకుమార్, మాధురి, పి రమేష్, కే రమేష్ పాల్గొన్నారు.

## ఫీజుల బకాయి లకు లేని నిధులు మూసి సుందరీకరణకు ఎక్కడివి...?

### తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ



సికింద్రాబాద్, అక్టోబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): ఫీజు బకాయిలకు లేని నిధులు, మూసి సుందరీకరణకు ఎక్కడి వనీ తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం ఈసీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిధులు మొత్తం సంక్షేమానికి, జీతాల కే సరిపోతున్నాయని అన్నప్పుడు, మూసి సుందరీకరణ చేయమని ఎవరడిగారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో కూడా పెట్టలేదని, ఎవరు వినతిపత్రం ఇవ్వలేదనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మూసి సుందరీకరణ, జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ పైనున్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తుపై లేదనీ విమర్శించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 11 అక్టోబరు 2025



## దోమలగూడ పిఎస్‌లో సెంట్రల్ జోన్ డిసిపి తనిఖీలు

సికింద్రాబాద్, అక్టోబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): సెంట్రల్ జోన్ డిసిపి కే. శిల్పవల్లి శుక్రవారం గాంధీనగర్ డివిజన్ దోమలగూడ పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీ చేపట్టారు. మూడు సంవత్సరాల రికార్డులను, కేసులు దర్యాప్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆస్తి నేరాలలో దర్యాప్తులో ఉన్న కేసులను పరిష్కరించడం, ఆస్తిని తిరిగి పొందడం 65 శాతంగా ఉండటం పట్ల డిసిపి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో సంభాషించి గణేష్ నిమజ్జనం సమయంలో సిబ్బంది చురుకుగా విధులు నిర్వహించారని ప్రశంసించారు. డిజి ఆదేశాల మేరకు దృఢమైన, న్యాయమైన, స్నేహపూర్వక పోలీసింగ్ గురించి సిబ్బందికి ఇచ్చిన సందేశాన్ని ఆమె పునరుద్ఘాటించారు, ఫిర్యాదుదారులకు సానుభూతి, వేగవంతమైన ప్రతిస్పందన, కమ్యూనిటీ పోలీసింగ్, ప్రోయాక్టోవ్ పోలీసింగ్ విధుల నిర్వహణ అదనపు మైలు అని అన్నారు. అనంతరం స్టేషన్ పనితీరు, అధికారుల స్పందన పై స్థానికులతో సంభాషించారు. వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు, కాలనీలలో అవగాహన కార్యక్రమాలను అభ్యర్థించారు. స్థానికుల అదృష్టం మేరకు ఎస్ హెచ్ ఓ, డి ఐ, ఎస్ ఐ లకు, సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతంలో తిరగాలని, విజిబుల్ పోలీసింగ్ చేయాలని, మహిళా భద్రత, సైబర్ నేరాలు, మాదకద్రవ్య దుర్వినియోగ వ్యతిరేకత, ట్రాఫిక్ నియమాలు, సీసీటీవీ కెమెరాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, క్రీడలు వంటి కార్యకలాపాలను చేపట్టడం ద్వారా యువత, సమాజాన్ని పాల్గొనేలా చేయాలని ఆదేశించారు. సిబ్బంది మరింత చురుకుగా ఉండాలని, వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించాలని ఆదేశించారు.



## ముషీరాబాద్ మహంకాళి దేవాలయం హైకోర్టు వ్యవహారంలో పిటిషనర్ తేజ గౌడ్ వైపు తీర్పు

### ఎనిమిది వారాల్లో విచారణ జరపాలని కమిషనర్‌కి ఆదేశం

సికింద్రాబాద్, అక్టోబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): ముషీరాబాద్ మహంకాళి దేవాలయం లో ట్రస్ట్ బోర్డ్ సభ్యుల నియామకంలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేజ గౌడ్ హైకోర్టులో వేసిన పిటీషన్ పై కోర్టు శుక్రవారం తీర్పునిచ్చింది. ఈ తీర్పు పిటిషనర్ తేజ కు అనుగుణంగా మొగ్గు చూపింది. శుక్రవారం తీర్పు కాఫీ ని పిటిషనర్ తేజకు అందించింది. ముషీరాబాద్ శ్రీ మహంకాళి దేవాలయంలో అవకతవకలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేజ గౌడ్ తగిన సాక్షాదారాలతో హైకోర్టులో వేసిన పిటీషన్ ను పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఈ తీర్పునిచ్చింది. రిట్ పిటిషన్ (W.P. No.24007/2025)లో, కోర్టు ఎండోమెంట్స్ కమిషనర్ ఎనిమిది వారాల్లో పిటిషనర్ ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించింది. మహంకాళి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ లో ఏడు మంది సభ్యులతో ఉండాలని ఎండోమెంట్ చట్టం ప్రకారం ఉన్న కేవలం నలుగురు సభ్యులతో సమావేశం జరిపి ఆదరాబాదరగా ప్రమాణస్వీకారం చేయించి అందులోనూ ఒక సభ్యుని వయోపరిమితి దాటిన నియమించడం మరో సభ్యురాలుపై గతంలోనే పెండింగ్ కేసులు ఉండడంతో ట్రస్ట్ బోర్డ్ నియామకాలు అవకతవకలు జరిగాయని తెలిపారు. దీనిపై న్యాయ విచారణకు హైకోర్టును ఆశ్రయించి ఆలయ పరిపాలనలో ప్రజాధనం భక్తుల విశ్వాసాన్ని దుర్వినియోగం చేయడంపై పిటిషన్ దాఖలు చేయగా కోర్టు సుదీర్ఘ విచారణ అనంతరం ఇరుపక్షాల వాదనలు విని తేజ గౌడ్ వాదనలను సమర్థిస్తూ దేవాదాయ కమిషనర్ కు ట్రస్ట్ సభ్యులపై దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేస్తూ తీర్పునిచ్చింది. ఆలయం శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం ప్రజల భక్తి స్థలం దానిని వ్యక్తిగత లాభం కోసం వాడటం అవమానియం, ఆలయాన్ని ధర్మబద్ధంగా నడిపించడమే తన ధ్యేయం అన్నారు. అన్యాయం జరగకుండా పోరాటం కొనసాగిస్తానన్నారు.



## ఫతేనగర్ పరిధిలో దత్తాత్రేయ హెూమంలో పాల్గొన్న బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్10 (వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ లో శివాలయంలో శుక్రవారం దత్తాత్రేయ హెూమం కాంగ్రెస్ నాయకుడు నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన హెూమ క్రతువులో పాల్గొన్నారు. బండి రమేష్ పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మహాదేవుడు, దత్తాత్రేయ కృపతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, వరహాల స్వామి, మధురి రామ్, అరుణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే 'ఇందిరమ్మ క్యాంటీన్'

**కూకట్‌పల్లిలో కాంగ్రెస్ నేతల భోజన పరిశీలన**

**ఆహార నాణ్యత, రుచిపై సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు**

**త్వరలో అల్పాహారం సేవలు ప్రారంభం**




కూకట్‌పల్లి, అక్టోబర్ 10(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ క్యాంటీన్'లో పేదలకు అందుతున్న భోజనం నాణ్యత, రుచిని కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు క్యాంటీన్‌ను సందర్శించి స్వయంగా భోజనం చేశారు. పప్పు, కర్రి, పచ్చడి తో భోజనం రుచిగా ఉన్నట్లు నేతలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ భోజనం చేస్తున్న స్థానికులతో నేతలు మాట్లాడుతూ ఆహారం ఎలా ఉందని, కూరగాయలు రుచికరంగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజనం మాత్రమే అందిస్తున్నారు. కేవలం రూ.5 చెల్లించి పేదలకు కడుపు నిండా భోజనం చేస్తున్నారని, ఒక భోజనం పూర్తి ఖరీదు రూ. 29.83 కాగా, ఇందులో లబ్ధిదారుడు రూ.5 చెల్లిస్తుండగా, మిగిలిన రూ. 24.83ను జీహెచ్ఎంసీ సబ్సిడీ రూపంలో భరిస్తోందని తెలిపారు. భోజనం నాణ్యత, రుచి చాలా బాగున్నాయని, ఇంత తక్కువ ధరలో మంచి ఆహారం దొరకడం సంతోషంగా ఉందని స్థానికులు నేతలకు తెలిపారు. ప్రజల నుంచి సానుకూల స్పందన రావడంతో నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సతీష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం, ఆకలి తీర్చాలనే సంకల్పంతోనే ఈ ఇందిరమ్మ క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నేతలు ముఖ్యమైన ప్రకటన చేశారు. ప్రస్తుతం మధ్యాహ్నం 12:00 గంటల నుంచి 2:30 గంటల వరకు భోజనం అందిస్తుండగా, త్వరలోనే ఉదయం 7:00 గంటల నుంచి 9:30 గంటల వరకు కేవలం రూ. 5 కే టిఫిన్ సేవలను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ నాయుడు,114 డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్,115 డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, మేకల మైకల్, ఏఎంసీ డైరెక్టర్ ఫణీంద్ర, డివిజన్ సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్, కృష్ణారెడ్డి, పవన్ పాల్గొన్నారు.

## ఓయూ నాన్ - టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా యారాల రాజేష్



సికింద్రాబాద్, అక్టోబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ నాన్-టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘానికి నూతన అధ్యక్షుడిగా యారాల రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏ మేరకు శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ఆవరణలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు సూర్యచందర్ మాట్లాడుతూ, నూతన అధ్యక్షుడికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. యారాల రాజేష్ నాయకత్వంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని, సంఘం మరింత బలపడుతుందని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానన్నారు. పోరాడితే పోయేదేమీలేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. నూతన అధ్యక్షుడికి వారి బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం ఉద్యోగుల క్రమబద్ధీకరణ, వేతన సవరణలు ఇతర ఉద్యోగ భద్రతా ప్రయోజనాల కోసం కృషి చేస్తుందని తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : తెల్లాపూర్ మునిసిపాలిటీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని ప్రాథమిక పాఠశాల చిన్నారుల కోసం రెండు వాటర్ ప్యూరిఫైయిర్లను రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు లవణ్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేష్,పాఠశాల సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తూర్పు శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలకే కాకుండా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సామాజిక కార్యక్రమాలతో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్తానిక నాయకులు గోపాల్ రెడ్డి, యం. సురేశ్, అరుణ్ గౌడ్, బి.మురళి, రవీందర్ రెడ్డి,హరీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఐసీసీలో ముద్దుగుమ్మల సందడి

మాదాపూర్: సినీనటీమణులు హెబ్బాపటేల్, అషురెడ్డితోపాటు పలువురు రూపదర్శినులు శుక్రవారం మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో సందడి చేశారు. హై లైఫ్ బ్రైడ్స్ పేరిట స్థానికంగా ఏర్పాటు చేసిన వస్త్రాభరణాల ప్రదర్శనకు హాజరైన అందాల భామలు.. చూడముచ్చటైన దుస్తుల్లో హెుయలుపోయారు. దేశంలోని వేర్వేరు నగరాలకు చెందిన ఫ్యాషన్ డిజైనర్లు రూపొందించిన వస్త్రాలను, ఆభరణాలను ఇక్కడి స్టాళ్లలో ప్రదర్శనకు ఉంచారు. వాటిల్లో రంగురంగుల చీరలు, మోడ్రన్ డ్రెస్సులు, నగలతోపాటు ఫ్యాషన్ ఉత్పత్తులు, గృహాలంకరణ వస్తువులూ ఉన్నాయి. ముఖ్యంగా పేరొందిన డిజైనర్లు తయారు చేసిన వివాహాది వస్త్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ నెల 12 వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## వేగ జ్యువెలర్స్‌లో మ్యూజియం కలెక్షన్ ప్రారంభం




ఫిల్మ్‌నగర్: దక్షిణ భారత్‌లోనే మొదటిసారిగా మ్యూజియం కలెక్షన్స్ (ఇన్-స్టోర్ జ్యువెలరీ ఎగ్జిబిషన్)ను జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మతల్లి మెయిన్ గేట్ వద్ద ఉన్న వేగ జ్యువెలర్స్‌లో శుక్రవారం ప్రారంభించారు. డా. సీహెచ్.ప్రీతిరెడ్డి, ప్రతిభా కుందా, నటీమణులు తేజస్వి మదివాడ, మాల్వి మల్హోత్రా, ప్రాంతికదాస్ హాజరయ్యారు. ఈ నెల 18 వరకు కొనసాగే ప్రదర్శనలో ఆభరణాలపై ఆకర్షణీయమైన ఆఫర్లు ప్రకటించారు. ప్రతి రూ.లక్ష విలువైన కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం, పోల్కీ జ్యువెలరీ కలెక్షన్‌పై జీరో మేకింగ్ ఛార్జీలు, జీరో వేస్టేజ్ ఆఫర్లు అందుబాటులో ఉంటాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# బీరంగూడ - కిష్టారెడ్డిపేట రహదారి పరిధిలో జంక్షన్ల అభివృద్ధికి నిధులు

**కోటి 50 లక్షల రూపాయలతో జంక్షన్ల అభివృద్ధి**

**జంక్షన్లలో మహనీయుల విగ్రహాలు..**

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

అమీన్పూర్ : బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట ఔటర్ రింగ్ రోడ్డు వరకు 68 కోట్ల రూపాయలతో చేపట్టిన 100 ఫీట్ల రహదారి విస్తరణలో భాగంగా మండే మార్కెట్ జంక్షన్, గ్రీన్ ఫీల్డ్ జంక్షన్, పటేల్ గూడ డబుల్ బెడ్ రూమ్ జంక్షన్లను ఒక కోటి 50 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

శుక్రవారం ఉదయం రెవెన్యూ, మున్సిపల్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి కూడళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ - కిష్టారెడ్డిపేట రహదారి పరిధిలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా గత ప్రభుత్వ హయాంలో



బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి విస్తరణ కోసం 68 కోట్ల రూపాయల కేటాయించి.. 100 ఫీట్ల రహదారిగా విస్తరించడం జరిగిందని తెలిపారు. రహదారి పరిధిలోని మండే మార్కెట్, గ్రీన్ ఫీల్డ్ జంక్షన్, పటేల్ గూడ డబుల్ బెడ్ రూమ్ జంక్షన్ల అభివృద్ధికి ఒక కోటి 50 లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు.

గ్రీన్ ఫీల్డ్ జంక్షన్ లో శివాజీ విగ్రహం, పటేల్ గూడా డబుల్ బెడ్ రూమ్ జంక్షన్ లో మహాత్మా గాంధీ విగ్రహాలను సొంత నిధులతో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. త్వరలో ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. సింఫనీ కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, తహసిల్దార్ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ట్రాఫిక్ సీఐ లాలూ నాయక్, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం డి ఈ వెంకటరమణ, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పెద్దన్న కేడం లింగమూర్తి 62వ పుట్టినరోజు వేడుకలు

### గజమాలతో కేక్ కోసి పట్టణ వ్యాప్తంగా

### సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 11 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి 62వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనను గజమాలతో సత్కరించి కేక్ కోసి స్వీట్లు పంచి ఆనంద ఉత్సవాల మధ్య లింగమూర్తి పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కెడం లింగమూర్తి జీవితంలో మరిన్ని పదవులు అధిరోహించాలని వారు జీవితంలో ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ఎల్లప్పుడు ఉండాలని మంచి ఆరోగ్యంతో ఉండి ఎల్లప్పుడూ ప్రజలకు సేవలు అందించాలని కోరారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆయన పుట్టు కాంగ్రెస్ వాది అని ప్రభుత్వాలు మారిన పార్టీ మారని వ్యక్తిగా సౌమ్యునిగా మంచి పేరు ఉందని అంతేకాకుండా ఎవరైనా ఏదైనా ఆపద అని వస్తే వారికి సహాయం చేయకుండా వదలడని తెలియజేశారు అంతేకాకుండా హుస్నాబాద్ లో అభివృద్ధి పథంలో నడిపించడంలో మంత్రి పొన్నం ప్రభాకర్కు అండగా ఉంటూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్నివేళలా అన్ని సందర్భాల్లో కాపాడుకుంటూ పెద్దన్న పాత్ర పోషిస్తున్నాడని తెలియజేశారు అంతేకాకుండా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికై నేటికీ సంవత్సరం గడిచిన సందర్భంగా నాయకులు కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలియజేశారు ఆయన జీవితంలో ఎన్నో పదవులు అనుభవించాలని సర్పంచిగా మరియు టీపీసీసీ మెంబర్గా మరియు బాలవికాస తెలంగాణ ఆంధ్రప్రదేశ్ గౌరవ అధ్యక్షునిగా సేవలందించారని కొనియాడారు మచ్చలేని వ్యక్తి అని మంచి మనసున్న వ్యక్తి అని కాంగ్రెస్ కార్యకర్తలు తెలియజేశారు మంత్రి పొన్నం సహకారంతో ఇంకా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని మరియు ఆయురారోగ్యాలతో వంద సంవత్సరాలు జీవించాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందుకాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్ గంపల శీను మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ భూక్య సరోజన దండి లక్ష్మి వల్లపు రాజు మరియు మార్కెట్ డైరెక్టర్ బిక్య నాయక్ కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి నాయిని రజిత కాంగ్రెస్ నాయకులు పెరుమండ్ల నరస గౌడ్ వీరన్న మాజీ ఎంపిటిసి బొమ్మగాని హరిబాబు కాంగ్రెస్ సీనియర్ నాయకులువెన్న రాజుమరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు వాయిదాతో బీసీలకు అన్యాయం

### బిఆర్ఎస్. మండల అధ్యక్షుడు గజబంకర్ రాజన్న




రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 10 : రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజబింకర్ రాజన్న పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికలను ఉద్దేశపూర్వకంగా వాయిదా వేస్తున్నారని, ప్రభుత్వం పై మండిపడ్డారు. 42% బీసీ రిజర్వేషన్లను హామీ ఇచ్చి, సుప్రీంకోర్టు పరిమితులు తెలిసిన, అమలు కానీ జీవో జారీ చేసి బీసీలను మోసం చేశారని ఆరోపించారు. సమావేశంలో మహిళా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్రహారం డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 10 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శంకర్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలు విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని ప్రతి కూలంగా ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ఆదర్శవంతమైన ఆన్ లైన్ జీవితాలతో పోల్చడం, సైబర్ బెదిరింపు, నిద్రలేమి, వంటివి ఆందోళన, నిరాశ, ఒంటరితనం, తక్కువ ఆత్మ గౌరవానికి దారితీస్తున్నాయని ఆయన వివరించారు. డోపమైన్ విడుదల ద్వారా నడిచే ఈ ఫ్లాట్ ఫామ్ లా వ్యసన స్వభావం, ఆన్ లైన్ లో ఉండాలని తప్పనిసరి అవసరాన్ని పెంచుతుందని, ఇది విద్యార్థుల ఉత్పాదకతను తగ్గించి, అసమర్ధత భావనాలకు దారితీస్తుంది అన్నారు. ఈ సందర్భంగా కళాశాల యు అండ్ మీ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

## మానసిక ఆరోగ్యం తోనే సమాజం అభివృద్ధి

### సీనియర్ సివిల్ జడ్జి డి నాగేశ్వరరావు




మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి10.అక్టోబర్: ప్రతి ఒక్కరూ మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్,సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెటుపల్లి బార్ అసోసియేషన్ గదిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయి మాట్లాడుతూ,రోజు, రోజుకి పెరుగుతున్న యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానసిక రోగులకు మరియు వికలాంగులకు చట్టపరమైన అనేక హక్కులు ఉన్నాయని,వారిపై వివక్ష చూపితే చట్ట ప్రకారం శిక్షార్హులు అని వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## శతాబ్ది కాలం నాటి పట్టు పితాంబరం చీర సిరిసిల్ల నేత కార్మికుడు

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 10: రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ చేనేత మగ్గంపై శతాబ్ది కాలం నాటి పట్టుపితాంబరం చీర ను మెదక్ జిల్లా రామాయంపేట స్వప్న గారి ఆర్డర్ మేరకు మళ్ళీ పునర్ సృష్టించాడు. 60 రోజుల పాటు శ్రమించి ఈ చీరను నేశాడు. చీర 660 గ్రాములు బరువుంటుంది. ఇందులో 362 గ్రాములు వెండి ఉపయోగించి నేశాడు. మామూలుగా చీర రెండు పక్కల అంచులు రన్నింగ్ లో వస్తుంది. కానీ ఈ చీరలో బార్డర్ బుటా మరియు మీనా వర్క్ అన్నీ కూడా చేతితో పెట్టి వేయడం విశేషం, శుక్రవారం రోజు వారికి అందించారు.




## శ్రీ కాల భైరవ స్వామి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 10 : కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఇసన్నపల్లి( రామా రెడ్డి) గ్రామంలోని శ్రీ కాల భైరవ స్వామి వారిని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికారు. దర్శన అనంతరం విప్ కు ఆలయ అర్చకులు వేదో ఆశీర్వాదం అందజేశారు.

# గురుకుల పాఠశాల అనుమానాస్పదంగా మరణించిన వివేక్ న్యాయం చేయాలంటూ కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన మాల మహానాడు నాయకులు

### మృతుని కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్ కిషోర్



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 11 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (జిల్లెల్లగడ్డ) లో తేదీ07-10-2025 మంగళవారం రోజున 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సానాది వివేక్ క్లాస్ రూమ్ వరండా ముందు అనుమానాస్పదంగా మృతి చెందడంతో, మృతుడి శరీరంపై మరియు సంఘటన జరిగిన స్థలం వద్ద అలాగే ఉపాధ్యాయులు చెబుతున్న సమాధానానికి పొంతన లేకపోవడం వలన విద్యార్థి తల్లిదండ్రులు హత్యగా భావించి ఇచ్చిన ఫిర్యాదును పారదర్శకంగా,వేగవంతం చేయాలని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈరోజు మృతుని కుటుంబ సభ్యులతో స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు , జిల్లా కలెక్టర్, ACP, RDOకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తరువాత విద్యార్థి మృతుడు వివేక్ కు నివాళులు అర్పించి నిర్వహించిన ప్రెస్ మీట్ లో జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో పిల్లాడు భవిష్యత్తులో ప్రయోజకుడు అవుతాడని గురుకుల పాఠశాలలో చేర్పిస్తే పూర్తిగా అధ్యాపకుల నిర్లక్ష్యం వలన ఉదయం పూటనే క్లాస్ రూమ్ ఎదురుగా అనుమాదాస్పద స్థితిలో మృతి చెందడం, విద్యార్థి మృతి చెంది నాలుగు రోజులు గడుస్తున్న ఇప్పటివరకు విధులలో నిర్లక్ష్యం వహించి మృతికి కారణమైన ప్రధానోపాధ్యాయులపై గాని ఉపాధ్యాయులపై గాని ఎలాంటి చర్యలు తీసుకోకుండా, స్థానిక మంత్రి కూడా దళిత విద్యార్థి మృతి చెందిన ఘటన పట్ల పట్టించుకోకుండా ఉన్నాడని, తక్షణమే స్పందించి బాధిత మృతుని కుటుంబానికి 50 లక్షల ఎగ్స్గ్రేషియా ప్రకటించాలని, అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఈ మృతి పై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని, ఇకముందు హాస్టల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా తగు పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, అలాగే పాఠశాలలో ఉపాధ్యాయులు స్థానికంగా ఉండి విద్యార్థుల పట్ల నియంత్రణతో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. బాధిత మృతుడి కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపట్టి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు, అనంతరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెన్న రాజు ఆధ్వర్యంలో వివేక్ చిత్రపటానికి పూలమాలవేసి నాయకులందరూ నివాళులర్పించారు. హుస్నాబాద్ జాతీయ మాలమహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిశోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు, జిల్లా మీడియా సెల్ ఇన్చార్జి జాల శ్రీనివాస్, హుస్నాబాద్ మండల నాయకులు దుంద్ర సుమన్, మ్యాకల శ్రీకాంత్,ద్యాగల సతీష్,సైదాపూర్ మండల నాయకులు వేరంగి సాయి కోహెడ మండల నాయకులు గుమ్మడి సాయి శ్రీరామ్ మరియు బాధిత మృతుడి బంధువులు బిళ్ళం రాములు, బోజు కనుకయ్య, బోజు నాని,బిళ్ళం కళ్యాణ్, సానాదుల మాధవన్, పులి రవి, గద్దల రాకేష్, రాగుల కృష్ణ మరియు తదితర కుల బాంధవులు పాల్గొన్నారు.




## గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన మైనార్టీ గురుకులం విద్యార్థులు

### అభినందించిన ఎమ్మెల్యే, ఎంపీ

హనుమకొండ, వాయిస్ టుడే: తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని తాంబరం %బా.×.దీ.జు.ు% కాలేజీలో వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాస్టర్ బాలమురుగన్ మరియు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారి మిస్టర్ రిషి నాద్ సమక్షంలో ఇటీవల జరిగిన పోటీలలో హనుమకొండ మైనార్టీ గురుకులంలో ఇంటర్ చదువుతున్న మహ్మద్ ఆసియా మరియు కొత్తవాడ గోల్డెన్ కిడ్స్ హై స్కూల్ చదువుతున్న మహ్మద్ ఇర్ఫాన్ తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి ప్రపంచస్థాయి గౌరవం సంపాదించారు. ఈ సందర్భంగా పశ్చిమనియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచిన యువ ప్రతిభావంతులు మహ్మద్ ఆసియా, మహ్మద్ ఇర్ఫాన్ గిన్నిస్ వరల్డ్ రికార్డులో బంగారు పతకం సాధించడం పట్ల ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని విజేతలను ఇద్దరిని సన్మానించి అభినందించారు. జిల్లాకు, రాష్ట్రానికి పేరు తేవడం గర్వకారణమని అభినందిస్తూ వీరిద్దరి భవిష్యత్తు మరింత ప్రతిభావంతంగా ఉండాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు.

## గల్ఫ్ లో రోడ్డు ప్రమాదం.. సిరిసిల్ల జిల్లా వాసి మృతి



రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 10 : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన దోమకొండ శ్రీకాంత్ (26) ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. 10 నెలల క్రితం దుబాయ్ వెళ్లిన శ్రీకాంత్ కు నాలుగు రోజుల క్రితం ప్రమాదం జరిగింది, చికిత్స పొందుతూ ఈనెల 7న మరణించాడు. గురువారం సాయంత్రం ఈ విషయం గ్రామానికి తెలియజేయడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కుటుంబ సభ్యులు, స్థానిక బంధువులు, కోరుతున్నారు.




## పత్రాలు లేని పది వాహనాలు సీజ్.. రవాణా శాఖ అధికారుల కొరడా

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 10 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, పత్రాలు లేని, పన్నులు చెల్లించని 10 వాహనాలను సీజ్ చేశారు. ఫిట్నెస్, బీమా, పొల్యూషన్ సర్టిఫికెట్, పర్మిట్ పత్రాలు తప్పనిసరిగా ఉంచాలని, పన్ను చెల్లించని వాహనాలపై 200% అపరాధ పన్ను విధిస్తామని అధికారులు హెచ్చరించారు. వాహనాల కాలపరిమితి 15 సంవత్సరాలు పునరుద్దరించుకోవచ్చని, రేడియం స్టిక్కర్లు లేకుంటే రూ,1000- 2000 జరిమానా విధిస్తామని తెలిపారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.




## డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆవిర్భావ వేడుక

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 10: నిర్మల్ జిల్లా కేంద్రం టి ఎన్ జి ఓ భవనం లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జాతీయ డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ వ్యవస్థాపకులు శ్రీ మానసాని కృష్ణారెడ్డి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోలా శ్రీనివాస్ సూచన సలహాల మేరకు, నిర్మల్ జిల్లాలో డి జె ఎఫ్ ఐదవ ఆవిర్భావ సభ వేడుకలను నిర్వహించడం జరిగింది జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు అయినటువంటి డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ నాలుగు వసంతాలు పూర్తి చేసుకొని ఐదవ వసంతంలోకి అడుగుతున్న సందర్భంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వ పథకాలు కొరకై పోరాడుతున్నటువంటి యూనియన్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విద్య వైద్య రంగాలలోనే కాకుండా ప్రభుత్వం సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు జర్నలిస్టులకు సరైన న్యాయం జరగాలని డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏర్పాటైనది. ఈ సమావేశానికి వివిధ సంఘాల నాయకులు పాత్రికేయ మిత్రులు అందరూ పాల్గొనడం జరిగింది ముఖ్య అతిథిగా వచ్చిన సంఘాల నాయకులు రాజు ముదిరాజ్ తెలంగాణ దివ్యాంగుల పునరావాస అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సట్టి సాయన్న బంజారా సేవా సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రోహిదాస్ రాథోడ్ రోహిదాస్ నిర్మల్ జిల్లా లంబడాకుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు జాదవ్ అశోక్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ నిర్మల్ జిల్లా కార్యదర్శి యాదవ రవీందర్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ యూత్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు జాదవ్ ప్రశాంత్ నాయక్ ఎన్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకే ప్రభాకర్ ఎంహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కృష్ణ ఫిసికల్ హ్యాండీక్యాప్డ్ లోకేశ్వర్ మండలాధ్యక్షుడు షేక్ శంకర్ డి జె ఎఫ్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు కాంబ్లే సూర్యకాంత్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగందుల సతీష్ డి జె ఎఫ్ ప్రధాన కార్యదర్శి మారాజు గంగాధర్ డి జె ఎఫ్ కోశాధికారి అరుగుల పోశెట్టి డిజే ఎఫ్ కార్యదర్శి తాడిచెట్ల మధుకర్ డి జె ఎఫ్ గౌరవ అధ్యక్షులు చింతపండు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ప్రధాన ఆసుపత్రి నర్సింగ్ కళాశాల నందు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 10: సింగరేణి ప్రధాన ఆసుపత్రి లోని నర్సింగ్ కళాశాల నందు శుక్రవారం నాడు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా? కిరణ్ రాజకుమార్ ఆదేశాల మేరకు 10-10-2025 న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నర్సింగ్ స్టూడెంట్స్ కు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెయిన్ ఆసుపత్రి సైకియాట్రిస్ట్ డా? విశ్వమేధి హాజరై నర్సింగ్ కళాశాల విద్యార్ధినులకు మానసిక రుగ్మతలు, వాటి కారణాలు, లక్షణాలు నివారణా మార్గాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారిణి డా౹౹ఎ లలిత, స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ రేణుక, ఫ్యాకల్టీ లలిత లక్ష్మి, రెహానా, నాగహేమ తదితరులు పాల్గొన్నారు




## హుస్నాబాద్ మండలంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి పాఠశాలనుఆకస్మిక తనిఖీ

### ఆహార నాణ్యత సరిగాలేదని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 11 హుస్నాబాద్ ప్రతినిధి: హుస్నాబాద్ మండలంలోని పందిల్ల స్టేజి వద్ద గల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. టమాటా పప్పు, పచ్చి పులుసు, గుడ్డు మాత్రమే వండారని పిల్లలకు పచ్చి పులుసు పెడుతూ అనారోగ్యానికి గురిచేస్తారా వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్త కామన్ డైట్ మెనూ వాడకుండా ఇష్టానుసారంగా పెడతారా ప్రిన్సిపల్ పైన మండిపడ్డారు. పిల్లలకు మెనూ ప్రకారం పెట్టలేదని యాక్షన్ తీసుకోవాలని డిఈఓ కీ ఫోన్ ద్వారా ఆదేశించారు. తక్కువ మంది పిల్లలు వచ్చారు, కూరగాయలు దొరకట్లేదు అని సాకులు చెబితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడమే మధ్యాహ్న భోజన పథకం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. మండలం లోని పందిళ్ల గ్రామ అంగన్వాడి సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అంగన్వాడి లో పిల్లలకు అందించే సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిల్లలకు సాంబారు గుడ్డు పెట్టినట్లు ఆయా కలెక్టర్ కి తెలిపారు. పిల్లలతో ఆప్యాయంగా పలకరించారు. పిల్లలకు అందించే స్నాక్స్ టేస్ట్ చేశారు రోజు సరిపడినన్ని పెట్టాలని ఆయా ను ఆదేశించారు. బాలింతలకు అందించే బాలమృతం ఇతర సరుకులను చెక్ చేశారు. విధులు సక్రమంగా నిర్వహించాలని అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## డీసీసీ నియామకం కోసం టీపీసీసీ అబ్జర్వర్ల నియామకం

### ఖైరతాబాద్ అబ్జర్వర్‌గా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 10: తెలంగాణ పీసీసీ అబ్జర్వర్ల నియమకాన్ని ప్రకటిచించారు. ఈ మేరకు తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గురువారం వెల్లడించారు. 33 జిల్లాలతో పాటుగా మున్సిపల్ కార్పొరేషన్ లకు 22 మంది ఏఐసీసీ అబ్జర్వర్లతో పాటుగా 84 మంది పీసీసీ అబ్జర్వర్లను ప్రకటించింది. ఇందులో ఎంపీ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా సీనియర్లను నియమించింది. ఈ పరిశీలకు నియమకంలో మహిళ నేతలకు సైతం అవకాశం కల్పించారు. ఖైరతాబాద్ జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా శక్తిసిన్హా గోహిల్, టీపీసీసీ అబ్జర్వర్లుగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వరావ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు లను ప్రకటించారు. ఏఐసీసీ ఆదేశాలను అనుసరించి అబ్జర్వర్లు డీసీసీ ఆశావాహుల రెజ్యూమ్ పరిశీలించి పూర్తిస్థాయిలో వివరాలు సేకరించి, అధిష్టానానికి అందజేయనున్నారు.




## కాంగ్రెస్ బిజెపిల నాటకంతోనే రిజర్వేషన్లకు శాపం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 10 : నిర్మల్ నిర్మల్ పట్టణంలోని కామారెడ్డి పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ బిజెపిలో కలిసి ఆడే నాటకం వల్లే బీసీ రిజర్వేషన్లకు శాపమైంది ఆమ్ ఆద్మీపార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ అన్నారు నిర్మల్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ మాట్లాడారు బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించకుండా కేవలం జీవో నైన్ ద్వారా ప్రభుత్వం ఎన్నికలు జరపాలని చూడడం బీసీలను మోసగించడమేనని అన్నారు బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దక్షిణ అయోధ్యకు "నూతన"శోభ

**భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి**

**ఆలయ విస్తరణ, ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి**

**టిటిడి ఆధ్వర్యంలో ఖమ్మంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం**

**సోమవారం స్థల పరిశీలన, త్వరలో పనులు ప్రారంభం**

### దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి"తుమ్మల" సమీక్ష



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 10: దక్షిణ అయోధ్య భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయానికి నూతన శోభ సంతరించుకొనుందని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పనులు శరవేగంగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఆయన మాటల్లో ఇలా.. మాడ వీధుల విస్తరణకు దిశానిర్దేశం... ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయింది. ఇప్పుడు ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ఫైనల్ చేసి ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు.

#### ఆగమశాస్త్రానికి అనుగుణంగా రూపకల్పన

ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. "భద్రాద్రి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిలో ఏ దశలోనూ నిర్లక్ష్యం ఉండరాదు" అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

#### భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం

భక్తులకు వసతి, రవాణా, పార్కింగ్, నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పూర్తయిన తర్వాత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా ఉండాలని అన్నారు.

#### అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ

ఆలయ అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం సాగుతున్నాయో లేదో నిరంతరంగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి దశ పనుల పురోగతిపై అధికారులు సమయానుకూల నివేదికలు సమర్పించాలని సూచించారు.భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే అక్కడ విశాలమైన యజ్ఞశాల, రామకోట మాడ వీధులు, ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు.

#### రాష్ట్రంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం లక్ష్యం

రాష్ట్రంలోని ప్రాముఖ్యమైన దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, భద్రాద్రి రామాలయం అభివృద్ధి ద్వారా తెలంగాణలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు.

ప్రభుత్వం భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తోంది. ఆలయాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ అభివృద్ధిని సమతుల్యంగా కొనసాగిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు.

#### ఖమ్మంలో టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కోసం మూడు అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టిటిడి అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. "సోమవారం టిటిడి అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ కొత్త ఆలయం నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుమల తత్వం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు మరింత దగ్గరగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తుమ్మల అన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం

### జాతీయ బీసీ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు

హుజూర్ నగర్ అక్టోబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణం లోని బీసీ భవన్ లోబీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రిజర్వేషన్లపై బీసీలకు జరిగిన అన్యాయంపై బీసీల సత్తా ఏమిటో చూపించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ స్పందన తరువాత బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు కార్యాచరణ ఉంటుందని తెలిపారు. నాలుగు వారాలు ఎన్నికలు వాయిదా వేస్తు కోర్ట్ స్టే ఇవ్వడం దురదృష్టకరమని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో నాలుగు రోజులుగా ట్రయల్ నడుస్తున్నప్పుడు మొదటి రోజే కాకుండా అనేక వాదుల విన్నాక స్టే ఇవ్వడం బాధాకరమన్నారు. ఇటువంటి సమయంలో అన్ని పార్టీలు బీసీలకు మద్దతుగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి రావినూతల ఇందిర, గోపాలపురం, బూరుగడ్డ గ్రామ అధ్యక్షులు ఎరగని గురుస్వామి, కాలువ వెంకటేశ్వరరావు, వార్డు అధ్యక్షులు, బండి నాగేశ్వరరావు, కర్నే కృష్ణ, శెట్టి శ్రీనివాస్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, కంబాల సీతమ్మ, కొత్తూరి బ్రహ్మాచారి,చిలక రాజు చిన్న సైదులు, గొట్టే ఆంజనేయులు, చిలక రాజు పెద్ద సైదులు, కాల్వ పెద్ద వెంకటేశ్వరావు, ఎస్.కె సైదా తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మ దగ్ధం

### భూపతి నరేష్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి




వాయిస్ టుడే అక్టోబర్ 11(మాడుగుల పల్లి): మాకు రావలసిన వాటా రానీయకుండా రిజర్వేషన్ వ్యతిరేకులు కుట్రలు పన్నుతున్నారని జనాభాలో 60 శాతానికి పైగా ఉన్నటువంటి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుంటే ఓర్వలేక కొంతమంది రెడ్డి జాగృతి సంస్థకు చెందినటువంటి నాయకులు హైకోర్టుకు వెళ్లి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడం చాలా సిగ్గుచేటని బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్ అన్నారు బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు ఇప్పటికైనా బీసీలు అంత ఐక్యంగా ఉండి రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని మేమేంతో మాకు అంత వాటాకై ఐక్యంగా ఉండకపోతే భవిష్యత్తులో బీసీలు వెనుకబడిపోతారని అన్నారు. రిజర్వేషన్ వ్యతిరేకులని ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ యువజన సంఘం నాయకులు జానపాటి రవి రజక, గుండెపూరి సత్యనారాయణ రజక, బంటు సత్యచంద్ర ముదిరాజ్, చాకలి బాలయ్య, పిట్టల శ్రీనివాస్, ఘంటా రాంబాబు యాదవ్, బంటు సైదులు ముదిరాజ్, భాషం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ధూమపానం మద్యపానం నిర్మూలనపై అవగాహన సదస్సు

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా అక్టోబర్ 10 : (జడ్చర్ల )నవాబు పెట్ మండల ఆరోగ్య ఉప కేంద్రంలో పొగాకు ద్వారా సంక్రమించే వ్యాధులు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన సందస్సును మండలంలోని పాఠశాలలో నిర్వహించారు మండల విద్యాధికారి నాగ్య నాయక్ ఎంఈఓ గ ఆధ్వర్యంలో పాఠశాలలో పొగాకు రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలని అందరూ భాగస్వాములు కావాలని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి రాములు ఎంపిహెచ్ఈఓ మాట్లాడారు. బాలమ్మ పిహెచ్ఎన్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం ఉన్నప్పటికీ కొందరు అలాగే సిగరెట్లు కాలుస్తున్నారని తద్వారా తాగే వాడికన్నా పక్క నుండి పీల్చే వారికి ఎక్కువ ప్రమాదం ఉందని



తెలియజేశారు. సిగరెట్టు కానీ బీడీ కానీ సరదాగా ప్రారంభమై వ్యసనంగా మారి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని , విద్యార్థులనుదేశించి మీ యొక్క ఇండ్ల లోపల ఎవరైతే జర్ధ తంబాకు బీడీ లేక సిగరెట్టు కాల్చే వారు ఉంటే మాన్పించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ నవాబుపేట ఉపాధ్యాయులు మరియు హెల్త్ సిబ్బంది శ్రీనివాసులు శకుంతల మరియు ఆశా కార్యకర్తలు నిర్మల లక్ష్మి, శారద ,మాధవి, పాల్గొన్నారు




వాయిస్ టుడే
23 Sep 2025 - Page 8
వైద్యులు లేక వెలవెలబోతున్న బస్తీ దవాఖాన అధికారుల నిర్లక్ష్యం

## బస్తీ దవఖానాను సందర్శించిన జిల్లా కలెక్టర్

**వాయిస్ టుడే కథనంపై స్పందించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే హైమావతి**

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 11 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని గోదాము గడ్డ వద్ద బస్తీ దవఖానలో వైద్యులు లేక వెలవెలబోతున్న బస్తీ దవఖానాలో అధికారుల నిర్లక్ష్యం అని సెప్టెంబర్ 23న వాయిస్ టుడే దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన జిల్లా కలెక్టర్ హైమావతిశుక్రవారం రోజున గోదాం గడ్డలోని బస్తి దవఖానాను సందర్శించారు. ఈ సందర్భంగా దవఖానను పరిశీలించి సిబ్బందిచే వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిప్యూటేషన్ మీద వచ్చిన డాక్టర్ వెళ్లిపోవడంతో రెండు నెలలుగా డాక్టర్ లేరని సిబ్బంది తెలపడంతో వెంటనే చర్యలు తీసుకుంటామని డాక్టర్ నియమిస్తామని తెలిపారు.దవాఖానకు వచ్చే రోగులను నిర్లక్ష్యం చేయకుండా వైద్యంఅందించి మందులు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు.వాయిస్ టుడే కథనం వచ్చిన సందర్భంగా కలెక్టర్ స్పందించడంతో పలువురు అభినందించారు. అంతేకాకుండా అంతేకాకుండా సమాజంలో ప్రజలకు ఏ ఇబ్బంది కలిగిన తన దృష్టికి తీసుకురావాలని తీసుకు వస్తే కచ్చితంగా సమస్య పరిష్కారం చేస్తానని ఆ దిశగా తన ప్రయత్నం చేస్తానని తెలియజేశారు



## యువతి ఫోటోలు బ్లాక్‌మెయిల్ కేసులో అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు

చందుర్తి, వాయిస్ టుడే, రాజన్న సిరిసిల్ల జిల్లాబీఅక్టోబర్ 10 : ఒక యువతి వ్యక్తిగత ఫోటోలు సోషల్ మీడియా లో వైరల్ చేస్తానని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన సలేంద్ర వేణు మరియు అతని స్నేహితుడు పోలే ప్రశాంత్ వృత్తంలో ఉన్నారు. వారు యువత యొక్క వ్యక్తిగత ఫోటోలు సేకరించి, వాటి ద్వారా ఇంస్టాగ్రామ్ లో ఫేక్ ఐడి సృష్టించి, ఆ యువతికి మెసేజ్ చేసి రూ. 5,00,000/- డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే ఫోటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బెదిరించారు.యువతి పరిస్థితిని చందుర్తి పోలీస్ అధికారులు కు తెలియజేసిన వెంటనే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను ఈ రోజు మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నారు మరియు రిమాండ్ కు తరలించారు. చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఈ సందర్భంలో మాట్లాడుతూ, "యువతలు తమ వ్యక్తిగత ఫోటోలను ఎవరితోనైనా పంచుకోవద్దు. సోషల్ మీడియాలో జాగ్రత్తగా ఉండాలి" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో SI రమేష్ మరియు చందుర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలకు న్యాయం చేయడమే మా ప్రధాన కర్తవ్యం : ఎస్పీ డి జానకి

మహబూబ్ నగర్ జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 10: పాలమూరు టౌన్ రూలర్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం పాలమూరు సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ విభాగాల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు సర్కిల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, ట్రాఫిక్ వ్యవస్థను మరింత క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఇటీవల సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించడం, బాధితులకు తక్షణ సహాయం అందించడంలో పోలీసు అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, దొంగతనాలు వంటి ఘటనలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు.ఎస్పీ అన్ని రికార్డులు, రిజిస్టర్లు, దర్యాప్తు ఫైళ్ళను స్వయంగా పరిశీలించి, సిబ్బంది యొక్క పనితీరు, క్రమశిక్షణ, ప్రజా సేవలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రమణారెడ్డి, మహబూబ్ నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, వివిధ మండలాల ఎస్సైలు పాల్గొన్నారు.

## వేములవాడ లడ్డు వివాదం.. మంత్రి కొండా సురేఖ అధికారులకు ఆదేశాలు



రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 10 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లడ్డుపై వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆరా తీశారు. ఆలయ అధికారులను సమగ్ర వివరాలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. లడ్డుపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులకు లేఖ రాసినట్లు ఆలయ ఈవో రమాదేవి స్పష్టం చేశారు. ఎక్కడ లోపం జరగలేదని, అయితే భక్తుల మనోభావాలను గౌరవించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి కొండ సురేఖ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## భారీ వర్షాలకు పిడుగు పడి బర్రె మృతి



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా అక్టోబర్ 10: (జడ్చర్ల )నవాబు పేట్ మండలం పరిధిలో ఉన్న కారుకొండ గ్రామానికి చెందిన సాకలి కిష్టయ్య బర్రె గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షాల వల్ల పిడుగు పడి బర్రె మరణించడం జరిగింది పొలందగ్గర చింత చెట్టు సమీపంలో మేస్తుండగా పిడుగు పడి మరణించడం జరిగింది ఆయనకు జీవనాధారం బర్రెలపై ఆధారంగా ఉంది ప్రభుత్వ అధికారులు పూర్తి విచారణ చేసి సాకలి కిష్టయ్య కు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లించాలన పాడి రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు బర్రె విలువ సుమారు 40,000 నష్టం జరిగిందని ఎలాగైనా ప్రభుత్వమే ఆదుకోవాలని. నష్టపరిహారం మంజూరు చేయాలని కోరుతున్నారు.

## ఖేలో ఇండియాలో ఖోఖో సెంటర్ సెక్యూరిటీ సీసీ కెమెరాలు ఏర్పాటు



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-10 వాయిస్ టుడే: కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నడుస్తున్న ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ లో శుక్రవారం సీసీ కెమెరాలు అమర్చారు. ఖో ఖో కోర్టుకు నాలుగు వైపుల నాలుగు కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ సురేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఖేలో ఇండియా సెంటర్లు నడుస్తున్న సందర్భంగా సుల్తానాబాద్ లో కూడా సిసి కెమెరాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఎం రవీందర్, ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ కోచ్, మాజీ భారత ఖోఖో జట్టు క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్,పీఈటి తమ్మనవేణి కుమార్ తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు..



## పెన్షనర్స్ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

జమ్మికుంట అక్టోబర్ 10 (వాయిస్ టుడే) : జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలో ఏఐఆర్ఆర్ఎఫ్, ఎన్సిసిపిఏ, ఫోరమ్ ఆఫ్ నేషనల్ పెన్షనర్స్ అసోసియేషన్, ఎఫ్ ఓ సి పి ఏ పిలుపుమేరకు జమ్మికుంట బ్రాంచి ఆద్వర్యంలో బారీ ఎత్తున దర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షులు, జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ దాసరి రాజేశ్వర్ మాట్లాడుతూ పెన్షనర్స్ యొక్క న్యాయమైన డిమాండ్లు అయినటువంటి పెన్షన్ వాలిడేషన్ బిల్లు 2025ను రద్దు చేయాలి,అందరికి పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలి,8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసి వెంటనే అమలు పరచాలి. కోవిడ్ సమయంలో నిలిపివేసిన 18 నెలల కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలి. లేని పక్షంలో రాబోవు కాలంలో వంతుల వారిగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆర్ పి డబ్ల్యూ ఏ శాఖ కార్యదర్శి శీలం మల్లేశం మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్కు రైలు ప్రయాణంలో రాయితీలను పునరుద్దరించాలి, మరియు పెన్షనర్ల న్యామైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటస్వామి, వైస్ ప్రెసిడెంట్ యం.డి ఖాజామొయినొద్దీనన్, ట్రెజరర్ యం.డి ఖాదర్ ఖాన్, బి.సాంబయ్య, అసిస్టెంట్ సెక్రటరీ ఎస్.రాజయ్య, ఎస్ పోచయ్య, ఎన్సిసిపిఏ లో భాగస్వాములైన తాప్రా జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగే చంద్రయ్య, శీలం సారభద్ర స్వామి నాతోపాటు 100 మంది పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి ఎంపీడీవో బి. మధుసూదన్‌కు షోకాజ్ నోటీసు

### మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని జిల్లా ప్రజా పరిషత్ ఆదేశం



చిగురుమామిడి, అక్టోబర్ 10 (వాయిస్ టుడే) : గ్రామపంచాయతీ ఎన్నికల వార్డు రిజర్వేషన్లలో జరిగిన తప్పిదాలపై చిగురుమామిడి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బి. మధుసూదన్‌కు జిల్లా ప్రజా పరిషత్ అధికారులు షోకాజ్ నోటీసు జారీ చేశారు. జిల్లా ప్రజాపరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సంతకం చేసిన ఆదేశాల ప్రకారం, చిగురుమామిడి గ్రామం 3వ వార్డు, రేకొండ గ్రామం 14వ వార్డుల రిజర్వేషన్ వివరాలను తప్పుగా నమోదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గెజిట్ ప్రచురణ అనంతరం కూడా పొరపాట్లు సరిచేయడంలో నిర్లక్ష్యం వహించారని నోటీసులో పేర్కొన్నారు.

అలాగే, ప్రభుత్వం నిర్దేశించిన 42 శాతం రిజర్వేషన్లు వెనుకబడిన వర్గాలకు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, ఆయన వాటిని UR-Women, UR-W/Mలుగా నమోదు చేశారని నోటీసులో వివరించారు. గతంలో పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోపై మానసిక వేధింపులు, దుర్వ్యవహారం చేస్తున్నారని ఫిర్యాదు చేసిన విషయాన్ని అధికారులు గమనించినట్లు తెలుస్తోంది. మూడు రోజుల్లో తగిన వివరణ ఇవ్వాలని, లేకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ప్రజా పరిషత్ అధికారులు హెచ్చరించారు.

### హెచ్చరికలకూ మారని ఎంపీడీవో తీరు

జిల్లా కలెక్టర్ పలు మార్లు హెచ్చరించినా, స్థానిక మంత్రి కూడా మధ్యవర్తిత్వం చేసినా, ఎంపీడీవో బి. మధుసూదన్ వ్యవహారశైలి మారకపోవడం ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది. మహిళా కార్యదర్శులపై బెదిరింపులు, జీతాలు నిలిపివేతలు, తప్పుడు ప్రచారం వంటి చర్యలతో విసిగిపోయిన ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఆయనపై లంచాలు డిమాండ్ చేయడం, సమస్యలు వినకపోవడం, కార్యాలయానికి హాజరుకాకపోవడం, మీడియా ద్వారా తనకు అనుకూల వార్తలు ప్రచారం చేయించడం వంటి ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ ఇప్పటికే హెచ్చరించినా ఫలితం లేకపోవడం, స్థానిక మంత్రి బదిలీకి ప్రయత్నించగా మరో నియోజకవర్గం "మాకు అలాంటి అధికారి వద్దు" అంటూ నిరాకరించినట్టు సమాచారం. ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా? లేదా ఆయన బదిలీ జరుగుతుందా? అన్నది చూడాలి.



## టా ప్ర ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా

హుజురాబాద్ అక్టోబర్ 10 (వాయిస్ టుడే): నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎన్సిసిపిఏ) మరియు ఫోరం ఆఫ్ సివిల్స్ పెన్షనర్స్ అసోసియేషన్( ఎఫ్ఓ సిపిఏ) పిలుపుమేరకు అఖిల భారత స్థాయిలో జరుగుతున్న పెన్షనర్స్ హక్కుల పోరాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు పెన్షనర్ల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి మెమోరాండమును జిల్లా రెవెన్యూ అధికారి బి వెంకటేశ్వర్లు కరీంనగర్ కి అందించారు. ఇట్టి ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము మార్చి 2025లో కేంద్ర పౌర సేవలు సిసిఎస్ ( పెన్షన్స్) సవరణలు-ఆర్థిక బిల్లు 2025 ఆమోదిస్తూ పెన్షనర్లను ఇబ్బందికి గురి చేసే విధంగా యాంటీ పెన్షనర్స్ వాలిడేషన్ క్లాసును తీసుకువచ్చి పెన్షనర్లను రెండు విధాలుగా విభజించే కుట్ర చేయడం పట్ల పట్ల తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసినారు. పెన్షనర్స్ హక్కులను కాలరాచే ఈ యాంటీ పెన్షనరీ వాలిడేషన్ ఆర్థిక బిల్లును వెంటనే రద్దుచేసి రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారము సుప్రీంకోర్టులో డి ఎస్ నకారా 1982లో పెన్షనర్స్ హక్కులను సాధించిన విధంగా పెన్షనర్ హక్కులను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈపీఎఫ్ పెన్షనర్స్ కు కనీస పెన్షన్ 15000 చెల్లించాలని కోరారు, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వము ఏప్రిల్ 2024 నుండి పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ పెర్షనరీ బెనిఫిట్స్ అందక కోర్టుకు వెళ్లినప్పటికీ పెన్షనరీ బెనిఫిట్స్ అందించకుండా ఫైరవిల ద్వారా వెళ్లిన వారికి మాత్రమే నిధులు మంజూరు చేయడం పట్ల అసహనాన్ని వ్యక్తం చేస్తూ వెంటనే పెన్షనర్లు అందరికీ పెరిషనరీ బెనిఫిట్స్ నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా డిమాండ్ చేశారు. కార్యక్రమములో తాప్రా కరీంనగర్ జిల్లా కోశాధికారి ఇరుమళ్ళ తిరుమలయ్య, నాయకులు తాటిపాముల కనకయ్య, నల్ల ప్రభాకర్ రెడ్డి, గౌరీశెట్టి సాంబయ్య, చొల్లేటి మల్లారెడ్డి, అరుకాల చంద్రమౌళి, భారత ప్రభాకర్, పోచమల్లు, కొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా మహాసభ జయప్రదం చేయండి!

### - సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-10 వాయిస్ టుడే: రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం పూసాల పెద్దమ్మ గుడి దేవాలయం వద్ద నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ పదిహేను పదహారు తేదీల లో చారిత్రాత్మకమైన పట్టణం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి జిల్లా సిఐటియు నాలుగవ మహాసభలు నిర్వహిస్తున్నామని, ఈ మహాసభల లో కార్మికులు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, పారిశ్రామిక జిల్లా అయిన పెద్దపల్లి లో అనేక రంగాల ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజి లేని పోరాటాలు నిర్వహిస్తున్న సంస్థ సిఐటియు అని ఇలాంటి కార్మిక వర్గ సంస్థ అయిన సిఐటియు మహాసభల జయప్రదానికి అన్ని రంగాల కార్మి కులు, ఉద్యోగులు, ప్రజలు సహాయ సహకారాల అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలకు జిల్లాలోని ముప్పై రెండు సంఘాలు, పదిహేను మండలాల నుండి అనేక పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు వెయ్యి మంది హాజరవుతారని మొదటి రోజు వేలాది మందితో భారీ కార్మిక ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందన్నారు.

ఇందులో సిఐటియు అఖిలభారత రాష్ట్ర నాయకులు పాల్గొంటారని, సిఐటియు స్వతంత్ర కార్యాచరణతో పాటు ఐక్య పోరాటాల వారిదిగా నిలుస్తూ అనేక ఉద్యమాలకు పోరాటాలకు సమ్మెలకు జిల్లాలో నాయకత్వం వహిస్తుందని, రాబోయే రోజుల్లో కార్మిక వర్గ శ్రేయస్సు కోసం మరింత పట్టుదలతో కృషి చేయడానికి ఈ మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభల నిర్వహణ కోసం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఇందులో అనేక రంగాల ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు పట్టణ ప్రముఖులు వ్యాపార, వాణిజ్య వర్గాల అసోసియేషన్ నాయకులతో ఈ ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఈ ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో జరగబోయే మహాసభల జయప్రదానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, బండారి స్వామి, భూసారపు ఓదెలు, కొల్లూరి రవి, రవీందర్, కళ్లేపల్లి ప్రసాద్, రాజు, వలస రాజమౌళి, రాములు, అజీజ్, శంకరయ్య, సంతోష్, భరత్, లింగమూర్తి, నయీమ్, సుధాకర్ రావు, లింగన్న, సంజీవ్, శీను, ఓదెలు రాజు, రమేష్, బాలు, కనకయ్య, శ్రీధర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కేతిరెడ్డి కుటుంబం సేవలు అభినందనీయం

### - మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్



పెద్దవంగర, అక్టోబర్ 11 (వాయిస్ టుడే): నిస్వార్థ సేవ మాటల్లో కాదు, మనసులో ఉండాలి. సమాజానికి తిరిగి ఇవ్వాలనే గొప్ప తపనతో ముందుకు వచ్చిన కేతిరెడ్డి దీపిక-సోమ నరసింహారెడ్డి దంపతుల సేవలు ఆదర్శప్రాయం అని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ కొనియాడారు. తమ సొంత గ్రామమైన బొమ్మకల్లు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ దంపతులు చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

కేతిరెడ్డి దంపతుల కుమారుడు, ఎన్ఆర్ఐ అయిన విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామంలోని విద్యారంగ అభివృద్ధి పట్ల మమకారంతో ఉదారత చాటుకున్నారు. ఆయన సుమారు రూ. 1.20 లక్ష విలువైన పాఠశాల ఫర్నిచర్, మైక్ సెట్, అలాగే విద్యార్థులకు క్రీడా దుస్తులను బొమ్మకల్లు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు అందజేశారు.

### విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా..

పాఠశాల హెచ్ఎం లీలా శోభారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్, కేతిరెడ్డి కుటుంబం సేవా తపనను అభినందిస్తూ ప్రసంగించారు. "కేతిరెడ్డి సోమ నరసింహారెడ్డి సొంత గ్రామం బొమ్మకల్లుపై చూపుతున్న ప్రేమ, సేవాభావం నిజంగా హృదయాన్ని తాకే విధంగా ఉంది. విద్యా రంగంలో వారు చేస్తున్న సహకారం సమాజానికి ఆదర్శం. మనం సంపాదించినది మనకే కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగిస్తేనే మన జీవితం అర్థవంతమవుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. విద్యతోనే జీవితానికి నిజమైన విలువ వస్తుందని ఉద్బోధించారు. "క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుంటే విజయాలు మీ సొంతమవుతాయి. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించండి. సమయాన్ని వృథా చేయకుండా, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండండి," అని విలువైన సూచనలు చేశారు.

### ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లు.. విష్ణువర్ధన్ రెడ్డి హామీ

దాత, ఎన్ఆర్ఐ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం తన చిన్న ప్రయత్నం మాత్రమేనని వినమ్రంగా చెప్పారు. విద్యార్థుల్లో మరింత ఉత్సాహం నింపుతూ ఆయన ఒక ముఖ్యమైన హామీని ఇచ్చారు. "పదవ తరగతిలో మంచిగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు నేను ల్యాప్‌టాప్‌లు అందజేస్తాను" అని ప్రకటించారు. ఈ మాటలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, పట్టుదలను నింపాయి. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు సునీల్, శ్రీనివాస్, సురేష్, హరీష్, కమలాకర్, బాలరాజు, సత్యం రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పసులేటి వెంకటరామయ్య, స్థానికులు, గిరగాని రవి గౌడ్, గంగాధర్ యాదవ్, పొడిశెట్టి సమ్మయ్య గౌడ్, ఏర్సాని రామ్మూర్తి యాదవ్, బీసు శ్రీనివాస్ గౌడ్, పొడిశెట్టి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# బీఫామ్‌లు నేనే ఇస్తా..

## 25 ఏళ్లుగా ఇక్కడ నేనే లీడర్‌ను : ఎంపీ ఈటల

హుజురాబాద్ అక్టోబర్ 10 (వాయిస్ టుడే): బీ ఫారాలను నేనే ఇస్తా, ఇక్కడ 25 ఏళ్ల నుంచి నేనే లీడర్ను అని బిజెపి పార్టీ నాయకులు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో బీజేపీ పార్టీకి సంబంధించిన బి ఫారం లు ఎవరిస్తారు అనే విషయంపై ఈటెల రాజేందర్ కుండబద్దలు కొట్టినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో గందరగోళం సృష్టించిందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హుజురాబాద్ పట్టణంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేశారని, వంచించారని ఆయన మండిపడ్డారు. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పి, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి గందరగోళం సృష్టించారని ఈటల రాజేందర్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ మొదటి నుంచి సపోర్ట్ చేసిందని స్పష్టం చేస్తూ, కాంగ్రెస్ పార్టీకి నిజాయితీ, చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే ఈ అంశం అబాసుపాలైందని అన్నారు. కాంగ్రెస్ కొత్త పార్టీ కాదని, అనాలోచితంగా, మూరంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. ఈ రిజర్వేషన్ల అంశం రాష్ట్రానికి సంబం ధించింది కాదని, ఇది రాజ్యాంగ సవరణ అంశం, కేంద్రానికి సంబంధించిందని, రాజ్యాంగ బద్ధమా కాదా చూడాలని స్పష్టం చేశారు.



### 'డ్రామా' ఆరోపణలు..

కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు 'డ్రామా' అని, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసినప్పుడే ఇది తెలిసిపోయిందని ఈటల విమర్శించారు. బీసీ సంఘాలు, నాయకులు ఈ విషయంపై ఆలోచించాలని కోరారు. బీజేపీ వ్యతిరేకిస్తోందనేది పస లేని వాదన అని కొట్టిపారేసిన ఆయన, కేంద్రంలో కాంగ్రెస్ ఉన్నా రిజర్వేషన్లు సాధించలేరని, ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లపై చెంపలు వేసుకొని ప్రజలకు క్షమాపణ చెప్పి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని కాంగ్రెస్‌ను ప్రశ్నించారు.

పనులు చేసిన పాత ప్రజాప్రతినిధులకు, రెసిడెన్షియల్ స్కూల్లో ఉన్న పిల్లలకు సంబంధించిన బిల్లులు వెంటనే చెల్లించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు 'థు' అని అంటున్నారని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ వేధిస్తున్నాడని, చతికిల పడిన పార్టీని గెలిపిస్తే ఇప్పుడు ప్రజలను, ఉద్యోగులను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నిస్తూ, ఆరు గ్యారంటీలు, హామీల గురించి మాట్లాడట్లేదని, గతంలో ఉన్నవే ఇవ్వమని ప్రజలు అడుగుతున్నారని అన్నారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటుంది అని ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అబద్ధాల పునాది, గోల్‌మాల్ అని అభివర్ణించారు. హైదరాబాద్‌లో పేదల గుడిసెలు కూలకొట్టింది, ప్రజల బతుకులు నాశనం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. ఎప్పటికైనా ప్రజలకు అండగా, తోడుగా ఉండేది బీజేపీ మాత్రమేనని అన్నారు. పదవులకంటే ప్రజలే ముఖ్యం అని, కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే ప్రజల కోసం పోరాటం చేశానని గుర్తు చేసుకున్నారు. 'బీ ఫారంలు నేనే ఇస్తా, ఇక్కడ 25 ఏళ్ల నుంచి నేనే లీడర్‌ని' అని ఈటల రాజేందర్ ప్రకటించారు.

# హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే పాపం బిజెపి బిఆర్ఎస్ లదే

**రిజర్వేషన్ల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసిన రేవంత్ సర్కార్ మంత్రి పొన్నం**

**జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్**



కరీంనగర్,అక్టోబర్ 10(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 9 పై తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల స్పందిస్తూ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ నేతలతో కలిసి డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రానంతరం నుండి బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఎప్పుడు అంశాన్ని లేవనెత్తినా కోర్టు వేదికగా బిజెపి అడ్డుకుంటూ వస్తుంది. బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై మొన్న మండల కమిషన్ విషయంలో నిన్న హైకోర్టు స్టే విధించిన అంశంలో కూడా బిజెపి బీసీలపై విషం కక్కుతుంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మేం ఎంతో మాకు అంత అనే నినాదంతో కులగనన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని దృఢ సంకల్పంతో అసెంబ్లీ వేదికగా బీసీ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదింప చేయడంతో పాటు చట్టబద్ధంగా గవర్నర్ ఆమోదం కోసం ఆర్డినెన్స్ ను పంపడం జరిగింది. నాటి నుండి నిన్న హైకోర్టులో జీవో నెంబర్ 9 పై స్టే విధించే వరకు బిజెపి బీఆర్ఎస్ పార్టీలు తమ కుటిల బుద్ధిని ప్రదర్శిస్తూ అడ్డుకుంటూనే ఉన్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఢిల్లీ వేదికగా జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో అన్ని కుల సంఘాలను ఆహ్వానపరిచి ధర్నా చేపట్టినప్పటికీ ఈ రాష్ట్రం నుండి గెలిచిన ఎనిమిది మంది బిజెపి సభ్యులైన,కేంద్ర మంత్రి బండి సంజయ్,కిషన్ రెడ్డి అలాగే రాష్ట్రానికి చెందిన బిజెపి శాసనసభ్యులు మరియు 35 మందితో ప్రధాన ప్రతిపక్ష హోదాలో ఉన్న టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీలు ఎమ్మెల్యేలు ఎవరు కూడా ఆ ధర్నాలో పాల్గొనలేదు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఎలాంటి మద్దతు తెలియజేయకుండా బీసీలపై తమ కక్ష ధోరణిని వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ నాడు వీపీ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడైనా, నేడు నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్నప్పటికైనా బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో అడ్డుపడింది అడ్డుకున్నది బిజెపి పార్టీ మాత్రమే అని,మొదటి నుండి బిజెపి బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటూ బీసీల ప్రయోజనాల విషయంలో మాత్రం భద్ద శత్రువులుగా చూస్తూ గత 30 సంవత్సరాలుగా బీసీల రిజర్వేషన్ల శాతం పెంచకుండా అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నం చేసి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎన్నటి కైన రిజర్వేషన్ బిల్లు సాధించి ఎన్నికలకు వెళ్తాము అని,బిసిల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం నాయకులు రామిడి రాజిరెడ్డి,కామ్ రెడ్డి రాంరెడ్డి, రామిడి తిరుపతిరెడ్డి,కంకణాల అనిల్ కుమార్, సాయిని తిరుపతి,వంగల విద్యాసాగర్, కోల రమేష్,నూనె గోపాల్ రెడ్డి,శంకర్ పాల్గొన్నారు.

# బద్దిపల్లిలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన సుడా చైర్మన్



కరీంనగర్ రూరల్,అక్టోబర్ 10 (వాయిస్ టుడే): బద్దిపల్లి ఇందిరమ్మ కాలనీ నుండి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డులో మరియు ఆలయం పైన సుడా నిధులు పది లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక నాయకుల మరియు ప్రజల కోరిక మేరకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని సుడా నిధులతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఇవే కాకుండా ఇతర నిధులతో కూడా పనులను వేగవంతం చేస్తూ ఒకవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంజాల స్వామి గౌడ్,కోడూరి శ్రీనివాస్ గౌడ్ఉప్పు తిరుపతి,బత్తిని గణేష్,మునిగాల శ్రీనివాస్,భూపతి, తాంద్ర రాజు,సందీప్,లక్ష్మయ్య పాల్గొన్నారు.




# అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల పట్టివేత

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 10: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బోయిన్పల్లి మండలం మాన్వాడ ఇసుక రీచ్ లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేయుటకు ప్రయత్నించిన ఐదు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు

# కరీంనగర్ జిల్లాలో టీఆర్పీ పార్టీ రాష్ట్ర బంద్ విజయవంతం

**బలహీన జీవోతో బీసీలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం.**

**బీసీల ద్రోహి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని రాష్ట్ర పార్టీ కార్యదర్శి అఖిల్ పాషా డిమాండ్.**

కరీంనగర్.అక్టోబర్ 10(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టి కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బిసి రిజర్వేషన్స్ 42 శాతం అమలు చెస్తా అన్న విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పురితంగా వ్యవరించిందని,దానికి నిరసనగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా టీఆర్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కరీంనగర్ గీత భవన్ చౌరస్తా మరియు అలుగునూర్ చౌరస్తాలో నిరసన తెలిపి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం బంద్ విజయ వంతం చేయాలని రోడ్ల పైన బైఠాయించి ధర్నాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టి రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిసిలపై కపట ప్రేమ చూపిస్తుందని మరోసారి నిరుపన అయినది, తెలంగాణలో స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం



రిజర్వేషన్స్ కల్పిస్తామని కాంగ్రేస్ పార్టి ఎన్నికల సమయంలో కామరెడ్డి డిక్లరేషన్ ప్రకటించి బలహీన జియో నెంబర్ 9 ద్వారా బిసిలకు నోటి కాడ బువ్వ పెట్టినట్టు రేవంత్ రెడ్డి నటించి పెట్టిన బువ్వను తినే సమయంలో మరో రెడ్డితో కోర్టుల్లో కేసులు వేయించి గుంజుకున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ ఈ మూడు పార్టీలు అధిపత్యవర్గ పార్టిలే అని తెలంగాణ రాజ్యాధికార పార్టితోనే బిసిలకు న్యాయం జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాజ్యాధికార పార్టి బిసి ఎస్సి,ఎస్టి, మైనర్టి అగ్రవర్ణ పేదలను కలుపుని అధికారంలోకి వస్తాం అని తెలంగాణలో బిసి ముఖ్యమంత్రిని చేసుకుంటామని అన్నారు. బీసీల ద్రోహి రేవంత్ రెడ్డి బీసీల ఓట్లతో గద్దెనెక్కి తెలంగాణలో బీసీ ప్రజల పట్ల వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. బహుజనులవాట 96 శాతంఉందని, 4శాతం మాత్రమే అగ్రవర్ణాలదని తెలుకొని రాజకీయాల్లో ఉండాలని తెలిపారు. బీసీ రాజ్యాధికారం సాదించేవారకు బీసీ ముఖ్యమంత్రిని చేసుకునే వరకు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బీసీ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని అన్నారు. బీసీలకు సరైన న్యాయం చేయని బీసీల ద్రోహి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని అఖిల్ పాషా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు భుత్కూరి మధు, శివరాత్రి మోహన్, బుర్ర అశోక్, దురుశెట్టి చెందు, నేరెళ్ళ శ్రీకాంత్,సిరిసిల్ల అంజయ్య,గుండ సాయి, మంథని శ్రీకాంత్, అరుణ్, బుర్ర మల్లేశం,వెంకటేష్,చామన పెల్లి లక్ష్మీ, శంకరా చారి,జింక లావణ్య,ఎగుర్ల రమేష్, సులేమన్,జడగల శ్రీనివాస్, మాచర్ల అక్షయ్ పాల్గోన్నారు.



# ఐపిఎస్ విద్యార్థుల అథ్లెటిక్స్‌లో ప్రదర్శన బంగారు పతకాల విజయం

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్–10 వాయిస్ టుడే: జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు బంగారు పథకాలు సాధించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో బుధవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్.జి. ఎఫ్.ఐ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పద్నాలుగు సంవత్సరాల బాలుర విభాగంలో ఏం సంప్రిత్ వంద, రెండు వందల మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, జి హర్షవర్ధన్ ఆరు వందల మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని, శారీర దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,శివ, సతీష్ మమత పాల్గొన్నారు.




# ఆలస్యంగా జీతాలు.. ఆసుపత్రి ఎదుట ఉద్యోగుల మౌన ప్రదర్శన

హుజురాబాద్, అక్టోబర్ 10 (వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం తమకు ఆలస్యంగా జీతాలు చెల్లించడం పై నిరసన వ్యక్తం చేస్తూ హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిలోని వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు గురువారం మౌన ప్రదర్శన నిర్వహించారు. హుజూరాబాద్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రి ప్రధాన ద్వారం ముందు తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఉద్యోగులకు జీతాలు చెల్లించడం లో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ ప్లకార్డులు పట్టుకుని వారు నిశ్శబ్దంగా నిరసన తెలియజేశారు. జీతాలు చెల్లింపులో ప్రభుత్వ వైఖరి తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిజిఎంఈయు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వాతి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీ లోపే జీతభత్యాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీతాలు ఆలస్యం కావడం వల్ల ఉద్యోగులు ఆర్థికంగా ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా, నెలవారీ ఈఎంఐలు కట్టలేక రుణాలు తీసుకున్న సిబ్బంది యొక్క చెక్కులు బౌన్స్ అవుతున్నాయని, దీనివల్ల తమ సిబిల్ స్కోర్ తీవ్రంగా పడిపోతోందని ఆమె తెలిపారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేసిన వైద్య ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు. వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే గుర్తించి, వారికి ప్రతినెలా సకాలంలో జీతాలు చెల్లించి న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ మౌన ప్రదర్శన కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు సులోచన, భూమా, జ్యోతి, సునీత, ఏసుమణి, స్రవంతి, సుభాషిని, రమ్యకృష్ణ, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపులు అభివృద్ధి చెందాలి

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్**

కరీంనగర్,అక్టోబర్ 10(వాయిస్ టుడే): తెలంగాణలో అత్యధిక శాతం జనాభా కలిగిన మున్నూరు కాపులు రాజకీయాలకతీతంగా ముందుకు సాగి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ కోరారు. కరీంనగర్ లోని మంకమ్మ తోటలో మున్నూరు కాపు సంఘ%శీ% తెలంగాణ రాష్ట్ర సభ్యత్వాన్ని గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ చే చేపించారు. అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ మున్నూరు కాపులను సంఘటితం చేసి ఏకతాటిపై నడిపించేందుకు సభ్యత్వం ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి బలమైన శక్తిగా తయారు కావాలన్నారు. మున్నూరు కాపులు రాజకీయంగా, వ్యాపారంగా, విద్య పరంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసాల హరీష్ పటేల్ ,రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్, కుల బాంధవులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలుడు, బాలిక దుర్మరణం

ముదిగొండ, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడు, బాలిక మృతిచెందగా మరో బాలుడికి తీవ్ర గాయాలైన దుర్ఘటన ముదిగొండ మండలం పెద్దమండవ–బాణాపురం రహదారిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దమండవకు చెందిన పేరం ప్రవీణ్(14), అన్నా చెల్లెలైన గొర్రెముచ్చు సాయి, గొర్రెముచ్చు సన(9)లు ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళుతున్నారు. ప్రవీణ్ తొమ్మిదో తరగతి, సాయి ఇంటర్ ప్రథమ సంవత్సరం, సన నాలుగో తరగతి చదువుతున్నారు. వీరు ముగ్గురు వెళుతున్న వాహనానికి పెద్దమండవ– బాణాపురం మధ్యలో ప్రమాదం జరిగింది. ప్రవీణ్ అక్కడికక్కడే మృతిచెందగా.. తీవ్రంగా గాయపడిన సన 108 వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. సాయికి ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగిందా? పెద్దమండవ వైపు వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడం వల్ల ప్రమాదం జరిగిందా? అన్నది తెలియాల్సి ఉంది. ముదిగొండ సీఐ మురళి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ మరోసారి బీసీలను నిండా ముంచింది

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



కరీంనగర్,అక్టోబర్ 10(వాయిస్ టుడే): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెల్లని జీవో తీసుకువచ్చి బీసీలను కాంగ్రెస్ నిండా ముంచిందని ,రాజ్యాంగబద్ధంగా చేయాల్సిన రిజర్వేషన్ల ప్రక్రియను వదిలి కేవలం ఒక జీవో జారీచేసి డ్రామా చేసిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు.బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో జీవో నంబర్ 9పై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో గంగాడి కృష్ణారెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేశారు.బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించిన పరిణామాలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించినప్పుడు కూడా ఆ పార్టీకి రిజర్వేషన్ల పెంపు అంశం సుప్రీంకోర్టు తీర్పును శాసిస్తుందని,సాధ్యపడదనీ తెలిసీ కూడా కేవలం.బీసీలను ఏమార్చేలా, వారి ఓట్లను దొంగలించేలా నాటకానికి కాంగ్రెస్ పార్టీ తెరలేపిందనీ విమర్శించారు.అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన సగానికిపైగా హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ గొప్పలు చెప్పి,అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించి మోసం చేసిందన్నారు. కులగణన,బీసీ కమిషన్ నివేదికల ఆధారంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుంచి 42 శాతానికి పెంపు చేస్తామని మాయమాటలు చెప్పిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 31న అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్‌కు పంపిందనీ,గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి మూడు నెలల గడువు ఉన్నప్పటికీ,గడువు ముగియకముందే ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడిందన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం రాష్ట్ర ప్రభుత్వ దురుద్దేశాన్ని బహిర్గతంచేస్తోందన్నారు. ఈ పరిణామాలన్నీ పరిశీలిస్తేకాంగ్రెస్ ప్రతి ఎన్నికకు ముందు డ్రామాకు తెరతీస్తోందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. చట్టపరమైన మార్గంలో కాకుండా,చెల్లని జీవో తీసుకురావడం వలన ఈరోజు బీసీలు న్యాయంగా రావాల్సిన వాటిని కోల్పోతున్నారన్నారు.కోర్టులో నిలవదని తెలిసీ చెల్లని జీవోతో కోటా చెలగాటం ఆడిందన్నారు.ఇది బీసీల ఓట్ల కోసం వేసిన నాటకమే తప్ప సంక్షేమం కోసం చేసిన ప్రయత్నం కాదనీ,ఆరు గ్యారెంటీల లాగే,కాంగ్రెస్ 42% రిజర్వేషన్లపైనా హైడ్రామా చేసిందనీ ఆయన తీవ్రంగా మండిపడ్డారు.కులగణన,కమిషన్ నివేదిక, జీవోల జారీ ఈ మొత్తం ప్రక్రియలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పారదర్శకతను తుంచేసిందని, ఇంటింటి సర్వే అడ్డదిడ్డంగా చేపట్టిందని , అందుకే ఇప్పటివరకు కూడా గణాంకాలు బహిర్గతం కాలేదనీ విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోందనీ, అందుకే కుట్ర పూరితంగా అన్ని ప్రక్రియలను వాయిదా వేసి, ప్రజలను గందరగోళానికి గురి చేస్తోందన్నారు.

22 నెలలు గడిచినా బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదనీ, ప్రతీ రోజు కొత్త మాట,కొత్త డ్రామా కాంగ్రెస్‌కు అలవాటు అయిందన్నారు. బీహార్‌లో ఓట్లు కొల్లగొట్టడమే కాంగ్రెస్ లక్ష్యం.తెలంగాణ బీసీలకు చట్టబద్ధమైన న్యాయం చేయాలనే చిత్తశుద్ధి లేదు. సుప్రీం కోర్టు తీర్పునకు వ్యతిరేకంగా బిల్లు తెచ్చి ప్రజలను మోసం చేసిందని ఆయన ఈ సందర్భంగా తీవ్రంగా మండిపడ్డారు.



## మహిళల భద్రత పై విద్యార్థులకు అవగాహన సదస్సు

### – పాల్గొన్న షి టీమ్ సి ఐ సుజాత

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 10 : నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సీఐ కే. సుజాత అన్నారు. వరంగల్ లోని అల్ ఫోర్స్ కాలేజీ లో దాదాపు 200మంది విద్యార్థినీ లతో సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ షీ టీమ్ సీఐ కే.సుజాత మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, స్నాప్ చాట్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై, తెలియని ప్రదేశాలకు ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీ–సేఫ్ ఆప్ ను ఉపయోగించుకోవాలని, టీ–సేఫ్ ఆప్ పై అవగాహన కలిగి ఉండాలని, ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని సూచించారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి ఫిర్యాదు చేయాలని, లేదా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అల్ ఫోర్స్ కాలేజీ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, ఉమెన్ కానిస్టేబుల్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యం మంచి సమాజానికి సోపానం

### జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ధీరజ్ కుమార్




తొర్రూరు, అక్టోబర్ 10 వాయిస్ టుడే : మానసిక ఆరోగ్య సంరక్షణ హక్కు మాత్రమే కాదని,బాధ్యతగా తీసుకున్నప్పుడే మంచి సమాజం నిర్మితమవుతుందని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ధీరజ్ కుమార్ తెలిపారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, వైద్యాధికారి డాక్టర్ బి. నందనాదేవిలతో కలిసి జడ్జి మాట్లాడారు.మానవ వికాసానికి మానసిక ఆరోగ్యం ఎంతో కీలకమని తెలిపారు.మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా కనిపించినా... మానసికంగా బలహీనంగా ఉంటే జీవన గమనం లయ తప్పుతుందన్నారు. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలంటే మంచి అలవాట్లు అలవర్చుకోవాలన్నారు.సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. మానసిక ఆరోగ్యం సరిగా లేకుంటే నేర ప్రవృత్తి పెరుగుతుందన్నారు. డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ మానసిక రుగ్మతతో బాధపడేవారు తప్పనిసరిగా వైద్య నిపుణులను సంప్రదించాలన్నారు. ఔషధాలను క్రమం తప్పకుండా వాడడంతో పాటు వ్యాయామం, యోగాసనాలు, ప్రాణాయామం తదితరాలు చేస్తే మానసిక ఒత్తిడి మెరుగుపడుతుందన్నారు. ప్రధానంగా కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మీరాజ్ ,డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై బీజేపీ, బిఆర్ఎస్ వైఖరి స్పష్టత లేమి దుర్మార్గం: చాడ వెంకటరెడ్డి



చిగురుమామిడి, అక్టోబర్ 10 (వాయిస్ టుడే): బీసీ రిజర్వేషన్లపై బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు స్పష్టమైన వైఖరి ప్రదర్శించకపోవడం దుర్మార్గమని, అణగారిన వర్గాల అభ్యున్నతికి అడ్డుపడుతూ వారిని కేవలం ఓటు బ్యాంకులుగా ఉపయోగించుకుంటున్నాయని సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి విమర్శించారు. శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్లో జరిగిన సిపిఐ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

వెంకటరెడ్డి మాట్లాడుతూ, “రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమై, ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ బీసీ రిజర్వేషన్లపై కొంతమంది కోర్టును ఆశ్రయించడంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. ఎన్నికలు జరగకపోవడం వల్ల స్థానిక సంస్థల హక్కులు హరించబడ్డాయి. కేంద్ర ప్రభుత్వం 73వ, 74వ రాజ్యాంగ సవరణలను అమలు చేయాల్సిన బాధ్యత వహించాలి,” అని అన్నారు. అలాగే ఎన్నికలు జరగకపోవడం వల్ల మూడు వేల కోట్ల రూపాయలకుపైగా నిధులు నిలిచిపోయాయని, ఈ పరిస్థితికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే కారణమని ఆయన ఆరోపించారు. కేరళ రాష్ట్రం మాదిరిగా తెలంగాణలో కూడా స్థానిక సంస్థలకు అధికారాలు, నిధులు బదలాయించాలంటూ పలు సార్లు సూచించినప్పటికీ, ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు.

బీసీ రిజర్వేషన్లపై కేంద్రం తక్షణమే స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, తిరిగి చిగురుమామిడి మండలంలో ఎర్రజెండా ఎగరేయాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ ప్రజాప్రతినిధుల కాలంలోనే పేదలకు ఇళ్లు, సాగు నీరు, వరద కాలువల పనులు జరిగాయని గుర్తుచేసి, ఇప్పటికీ లింక్ కెనాల్స్ పనులు పూర్తి కాలేదని, వందల కోట్ల రూపాయలు మంజూరు అయినా అమలు స్థాయిలో కనిపించడం లేదని ఆయన విమర్శించారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ, చిగురుమామిడి మండలం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సీపీఐకి కంచుకోటగా నిలిచిందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యమని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఉన్నప్పటికీ ఎప్పుడైనా ఎన్నికలు జరిగే అవకాశముందని, ప్రతి గ్రామ శాఖ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అభ్యర్థుల ఎంపికను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి, చాడ శ్రీధర్ రెడ్డి, తేరాల సత్యనారాయణ, సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ, పైడిపల్లి వెంకటేష్, మాజీ మండల కార్యదర్శి ఎలగందుల రాజయ్య, మండల నాయకులు పరకాల కొండయ్య, గోలి బాపురెడ్డి, ఎం.డి. ఉస్మాన్ పాషా, ఇల్లందుల రాజయ్య, ఎనగందుల రాజు, రాకం అంజవ్వ, మంద ఎల్లయ్య, అల్లేపు జంపయ్య, కాత మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## న్యాయస్థానాల్లో నిలబడని జీవోతో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### చిగురుమామిడిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు

చిగురుమామిడి, అక్టోబర్ 10 (వాయిస్ టుడే): బీసీలకు న్యాయం చేయాలన్న పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్రం 9వ షెడ్యూల్‌లో చేర్చకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో%–%9కు చట్టబద్ధత లేదని, ఇది న్యాయస్థానాల్లో నిలబడదని సీఎం రేవంత్ రెడ్డికి తెలిసిన విషయమేనని వారు విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమాన్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాల వల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా పోయాయి. 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి, వాటిని సక్రమంగా అమలు చేయకుండా బీసీ రిజర్వేషన్లను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటుంది” అని తీవ్ర విమర్శలు చేశారు.

రాష్ట్రంలోని బీసీలను గారడి మాటలతో నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మాజీ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, పెద్దపల్లి అరుణ్, పెనుకుల తిరుపతి, మాజీ ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, మాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేష్, చింతపూల ఆంజనేయులు, పిల్లి వేణు, ఎంద్రా యాదయ్య, కర్నాల శ్రీనివాస్, పొతరవేని ఆగయ్య, కనగండ్ల రాజ కొమురయ్య, కాశబోయిన నరసయ్య, రెడ్డి మల్లేశం, వెంకన్న, దురిశెట్టి రమేష్, బండారిపల్లి చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ సీటు సాధించిన విద్యార్థికి సేవాతరుణి చేయూత




తొర్రూరు, అక్టోబర్ 10 వాయిస్ టుడే : మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన అతిక్–ఫాతిమా దంపతుల రెండవ కుమార్తె అతియ తరుణం తండ్రి అతిక్ గుండెపోటుతో మరణించాడు. పట్టుదలతో అతియ నీట్ 2025లో కాకతీయ మెడికల్ కాలేజీలో మెడిసిన్ సీటు సాధించిన నిరుపేద ఎస్సి కుటుంబానికి చెందిన విద్యార్థినికి లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన రూ.45,100 రూపాయలను శుక్రవారం పిడిజి లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, డిస్టిక్ జి ఎల్ టి కోఆర్డినేటర్ లయన్ వేలూరు శారద,ఆర్ సి దామెర సరేష్ ల సమక్షంలో నగదును అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సేవా తరుణి సభ్యులు పేద మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించి ప్రోత్సహించడం అభినందనీయమని,ఇలానే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు.అమ్మాయికి తన వంతు ఆర్థిక సహాయం అందిస్తానన్నారు.పేద విద్యార్థిని గురించి క్లబ్ కు తెలిపిన నాగవాణి, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థినికి కృషి బట్టల షాప్ నిర్వాహకులు చక్రపాణి రెండు జతల డ్రస్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ లయన్ డా. ఎస్ నాగవాణి,లయన్ ఉమా రెడ్డి, లయన్ సబిత, లయన్ నాగలక్ష్మి పాల్గొన్నారు.




## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

తొర్రూరు, అక్టోబర్ 10 వాయిస్ టుడే : పౌష్టికారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ ఏసిడిపిఓ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని నాంచారి మడూరు అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం పోషణ మాసం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్నారులకు అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం లభిస్తుందన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరదన్నారు. పిల్లల ఎదుగుదల శారీరక మానసిక వికాసం కోసం అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలన్నారు.